


# విజయభాను




విశాఖపట్నం, సోమవారం 30-07-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 303 పేజీలు : 8 వెల : 1 రూపాయి

జీఎస్టీ తగ్గింపు

## ప్రతికూలాంశమే..

### రేటింగ్ ఏజెన్సీ మూడీస్ వెల్లడి

*దిల్లీ: 88 రకాల వస్తువులపై వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)ను తగ్గిస్తూ ఇటీవల జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ తగ్గింపు దేశానికి ప్రతికూలాంశమే అని చెబుతోంది ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్. జీఎస్టీ తగ్గింపు దేశ ఆర్థిక స్థిరీకరణపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశాలున్నాయని అభిప్రాయాలు వ్యక్తం చేస్తోంది. జీఎస్టీ తగ్గింపు వల్ల ఏటా జీడీపీలో 0.04శాతం నుంచి 0.08శాతం ఆదాయ లోటు ఉంటుందని మా అంచనా. ఈ నష్టం తక్కువే అయినప్పటికీ.. ఇలా పన్ను రేట్లలో అస్థిరత్వం ఉండటం దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. దీని వల్ల ప్రభుత్వ ఆదాయంలో అనిశ్చితి ఏర్పడుతుంది. ఫలితంగా ఖర్చుల భారం పడుతుంది మూడీస్ ఓ ప్రకటనలో తెలిపింది.*

తరువాయి 2లో..

పోలవరాన్ని

## పూర్తి చేస్తా..

57 శాతం పనులు పూర్తి..

త్వరలోనే ప్రాజెక్టులు పరిశీలిస్తా

నరేగా పనులపై సమీక్ష

సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: పోలవరంపై 69వ సారి వర్చువల్ రివ్యూ నిర్వహించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. పోలవరం పనులను ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారం ద్వారా పోలవరం పనుల పరిశీలిస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఇప్పటికి 56.90% శాతం పూర్తి చేసినట్లుగా ఆయన తెలిపారు. నరేగా నిధులతో చేపట్టిన

తరువాయి 2లో..

## రైల్వే జోన్ అసాధ్యమని చెప్పలేదు

- పత్రికలకు భాజపా అంటే ఎందుకంత కోపం?
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



అమరావతి: రైల్వే జోన్ అసాధ్యమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఏపీలో రైల్వేజోన్ ఏర్పాటుపై అధికారుల కమిటీ సంప్రదింపులు జరుపుతోందన్న విషయాన్ని సుప్రీంకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్లో కేంద్రం స్పష్టంగా చెప్పిందన్నారు. అలాగే ఇటీవల పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం సందర్భంగా జరిగిన చర్చలోనూ హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రైల్వేజోన్ ఇస్తామని చెప్పిన విషయాన్ని కన్నా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన

తరువాయి 2లో..

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై

## వడ్డీరేటు పెంపు

### ఎస్‌బీఐ వెబ్‌సైట్‌లో వివరణ



దిల్లీ: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్లకు శుభవార్త. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై బ్యాంకు వడ్డీరేటును పెంచింది. డిపాజిట్లపై 5 నుంచి 10 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. కొత్త వడ్డీ రేట్లు జులై 30వ తేదీ నుంచి అమలవుతాయి. వివిధ కాలపరిమితులతో సాధారణ, వయో వృద్ధులు చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఇచ్చే వడ్డీ రేట్లలో చేసిన మార్పులను ఎస్‌బీఐ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. ఏడాది నుంచి పదేళ్ల కాలపరిమితికి రూ. కోటి కంటే తక్కువ చేసిన డిపాజిట్లపై వడ్డీని 5 నుంచి 10 బేసిస్ పాయింట్ల మధ్య పెంచింది. అంటే 0.05శాతం నుంచి 0.1శాతం పెరుగుతుంది. సాధారణ ప్రజలకు ఏడాది నుంచి రెండేళ్ల కంటే తక్కువ కాలపరిమితికి చేసిన డిపాజిట్లపై గతంలో వడ్డీరేటు 6.65శాతం ఉండగా ఇప్పుడు 6.7శాతానికి పెరిగింది. రెండేళ్ల నుంచి మూడేళ్ల కంటే తక్కువ కాలపరిమితికి 6.65శాతం నుంచి 6.75శాతానికి పెరిగింది. ఐదేళ్ల నుంచి పదేళ్ల వరకు డిపాజిట్లపై 6.75శాతం నుంచి 6.85శాతానికి పెరిగింది. సీనియర్ సిటిజన్లకు ఏడాది నుంచి రెండేళ్ల కంటే తక్కువ కాలపరిమితికి చేసిన డిపాజిట్లపై వడ్డీ రేటు 7.15శాతం నుంచి 7.2శాతానికి పెరిగింది. ఐదేళ్ల నుంచి పదేళ్ల కాలపరిమితికి 7.25శాతం నుంచి 7.35శాతానికి పెరిగింది. ఎస్‌బీఐ ఉద్యోగులకు, ఎస్‌బీఐ పెన్షనర్లకు ఎస్‌బీఐ ప్రతిపాదించిన వడ్డీ రేటు కంటే ఒక శాతం ఎక్కువగా ఉంటుంది.

## కాపు రిజర్వేషన్లపై మోదీని ఒప్పించాలి

- బీసీలకు ఇబ్బంది లేకుండా చూపాలి
- భాజపా డైరెక్షన్‌లో జగన్, పవన్
- మంత్రి కళా వెంకట్రావు



అమరావతి: భాజపా దర్శకత్వంలో నడుస్తున్న జగన్, పవన్.. కాపు రిజర్వేషన్లపై మోదీని ఒప్పించాలని మంత్రి కళా వెంకట్రావు సవాల్ విసిరారు. కాపులకు అన్యాయం చేసే నైజం జగన్‌లో స్పష్టంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మోదీ డైరెక్షన్‌లోనే జగన్ ఈ కామెంట్లు చేసుంటారని ఆయన అన్నారు. కాపు రిజర్వేషన్ల అంశంపై జగన్ తన వైఖరి స్పష్టం చేసిన నేపథ్యంలో కళావెంక్రటావు అమరావతిలో మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇబ్బంది లేకుండానే కాపు రిజర్వేషన్ల చేయాలని బిల్లు చేసి కేంద్రానికి పంపామని స్పష్టం చేశారు. వైఎస్ హయాంలో కాపులు, బలిజలకు ఇవ్వాల్సిన సీట్లను వేరే వారికి ఇచ్చారని విమర్శించారు. బీసీలకు వీసమెత్తు నష్టం లేకుండా కాపు రిజర్వేషన్లు అమలు చేయాలనే తాము కోరుతున్నామని తెలిపారు.

తరువాయి 2లో..

## ముద్రగడ వ్యాఖ్యలు బాధకలిగించాయి

### కాపురిజర్వేషన్లకు తమ పార్టీ వ్యతిరేకం కాదు .. దీనిపై మాట్లాడే నైతిక అర్హత చంద్రబాబుకు లేదు



హైదరాబాద్ : కాపు రిజర్వేషన్లపై ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. సోమవారం పార్టీ కేంద్రం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయంగా లబ్ధి పొందాలని కొన్ని శక్తులు కుట్ర పన్నాయన్నారు. కాపు రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేవని మాత్రమే తమ అధినేత వైఎస్ జగన్ చెప్పారని, కాపురిజర్వేషన్లకు తమ పార్టీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. వైఎస్ జగన్ హామీ ఇస్తే వెనక్కి తీసుకునే ప్రసక్తిలేదని, కాపు రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తునే ఉంటామన్నారు. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం వ్యాఖ్యలు బాధాకరమని, కాపులను బీసీల్లో చేరుస్తామని చెప్పి చంద్రబాబు ఏం చేశారని అంబటి ప్రశ్నించారు. 6 నెలల్లో బీసీ కమిషన్ వేసి కాపులను బీసీల్లో చేరుస్తామని హామీ ఇచ్చారని, మరి ఎందుకు చేయలేకపోయారని నిలదీశారు. ఈ రోజు వరకు కాపు రిజర్వేషన్ల అంశం ఎందుకు పెండింగ్‌లో

తరువాయి 2లో..




## ఉక్కుపాదం మోపుతా

- కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీపీ
- నా తొలి పోస్టింగ్ ఇక్కడే
- పోలీసు శాఖకు సమర్థవంతమైన సేవలు
- కొత్త సీపీ మహేష్ చంద్ర లడ్డా



విశాఖ క్రైం: నగరంలో పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసి, దందాలు, అరాచకత్వాలపై ఉక్కుపాదం మోపనున్నట్లు సోమవారం బాధ్యతలు నిర్వహించిన నగర సీపీ మహేష్ చంద్ర లడ్డా పేర్కొన్నారు. ఇప్పటి వరకు సీపీగా బాధ్యతలు స్వీకరించిన యోగానంద్ విశాఖ సీపీగా నియమితులైన లడ్డాకు పుష్పగుచ్ఛాన్నిచ్చి అభినందనలు తెలిపారు. మాజీ సీపీ యోగానంద్‌కు బదలీ కావడంతో విశాఖకు కొత్త సీపీగా మహేష్ చంద్ర లడ్డా నియమితులయ్యారు. సోమవారం ఉదయం పోలీసు కమిషనరేట్‌లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ నగరాన్ని ప్రశాంత నగరంగా ఉంచుతానన్నారు. ఆయనను నగర

తరువాయి 2లో..

**సినిమా థియేటర్లలో పానీయాలు, తినుబండారాల అధిక ధరలకు కళ్లెం**

**ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ 180042500333**

**తూనికలు, కొలతలశాఖ కంట్రోలర్ అకున్ సబర్వాల్**

వార్త 8వ పేజీలో



## అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నర్సింహారావు



విజయనగరం : జిల్లా అదనపు ఎస్పీగా ఎం. నర్సింహారావు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో బదిలీ అయిన అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ నుండి బాధ్యతలు స్వీకరించారు. 1989 సబ్ ఇన్స్పెక్టర్ల బ్యాచ్‌కు చెందిన నర్సింహారావు గారు గతంలో విజయనగరం జిల్లాలో సాలూరు, బొబ్బిలి, విజయనగరం 1వ పట్టణ, ఎల్విన్‌పేట, విశాఖపట్నం సిటీ, విశాఖపట్నం రూరల్, ఎసిబి, పోలీసు శిక్షణ కేంద్రంలో వివిధ హెూదాలలో పనిచేసారు. నేరాలను నిరోధించుటలోను, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్ధవంతంగా పనిచేసి ప్రజలు, పోలీసు అధికారుల మన్ననలు పొందడంతోపాటు, ఉన్నతాధికారులనుండి పలు రివార్డులను, అవార్డులను పొందారు. విజయనగరం పోలీసు శిక్షణ కేంద్రంలో డిఎస్పీగా పనిచేస్తూ ఇటీవల అదనపు ఎస్పీగా ఉద్యోగోన్నతి పొందారు. జిల్లా ప్రజలకు సుపరిచితులు అయిన నర్సింహారావు అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు. జిల్లా పోలీసుశాఖకు చెందిన పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావుని మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం,అదనపు ఎస్పీ ఎం.నర్సింహారావు జిల్లా ఎస్పీ జి. పాలరాజుని మర్యాద పూర్వకంగా కలవగా, జిల్లా ఎస్పీజి. పాలరాజు శుభాకాంక్షలు తెలిపారు.

## 3న వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక

విజయనగరం : ఆగస్టు 3వ తేదీన విద్యుత్ డివిజన్ పరిధిలో వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదికను ఏర్పాటుచేస్తున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ చైర్‌పర్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు విజయనగరం డి2 సెక్షన్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటన్నర వరకు జరిగే ఈ కార్యక్రమంలో కేసులు విచారించి వినియోగదారులకు అవగాహన కల్పించడంతోపాటు క్యాంప్ కోర్టు నిర్వహిస్తామని వివరించారు.

## జివిఎంసి గ్రీవెన్సుకు 147 ఫిర్యాదులు

విశాఖపట్నం, :- జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 147 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 147 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 46 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్ కు సంబంధించి 18, నాలుగవ జోన్‌కు సంబంధించి 3, ఐదవ జోన్‌కు సంబంధించి 75, ఆరవ జోన్‌కు సంబంధించి 5 ఫిర్యాదులందాయి.

# ప్రజా వినతులపై పెరిగిన సానుకూల స్పందన

విజయనగరం : తమ వద్దకు వచ్చే వందలాది మంది పేదలు సమర్పించే ప్రజా వినతులపై జిల్లా కలెక్టర్ మరియు సహచర జాయింట్ కలెక్టర్ తీసుకుంటున్న శ్రద్ధ వలన ప్రజావినతులను అందించుటకు వచ్చే పేదల సానుకూల స్పందన ఎంతగానో పెరిగి వినతిదారులతో కలెక్టరేట్ ఆడిటోరియం సందడిగా మారింది. తెర్లాం మండలం తెర్లాం గ్రామానికి చెందిన బోగి గవరయ్య అనే డప్పువాయిద్య కళాకారుడు విన్నవిస్తూ తనకు 68 సంవత్సరాలని, డప్పు కళాకారునిగా ఎంతో ప్రావీణ్యత చెందిన వృద్దుడనని తనకు వృద్ధాప్య కళాకారుల పించన్ ఇప్పించమని విన్నవించారు. నెల్లిమర్ల గ్రామం కీర్తి వీధికి చెందిన చందక సన్యాశిరావు విన్నవిస్తూ తనకు 13 సంవత్సరాల క్రితం వివాహమైందని, ఇద్దరు పిల్లలు ఉన్నారని, కూలి చేసుకొని బ్రతుకున్నానని ఇంటి స్థలం మంజూరు చేస్తే ఒక పాకవేసుకొని అయినా కుటుంబం అంతా బ్రతుకుతామని విన్నవించారు. గరివిడి మండలం చుక్కవలస గ్రామానికి చెందిన ఎన్.బంగారురాజు విన్నవిస్తూ గ్రామంలో టవర్ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, టవర్ వేస్తే గ్రామంలో గర్భిణీలకు, పిల్లలకు ఎంతో హానికరమని కావున టవర్ నిర్మాణ కార్యక్రమాన్ని ఆపించాలని విన్నవించారు. పి.జయరామ్ అనే రిటైర్డ్ ఉప తహశీల్దార్ విన్నవిస్తూ తాను విజయనగరం 18వ వార్డు లంకవీధికి చెందిన వాడనని తమ వార్డులో కరుమర్జి చైతన్య అనే వ్యక్తి ఇంటిలో నిర్మించుకున్న వాటర్ ప్లాంట్ వల్లవార్డులో ఉన్నబోరులలో నీరు అందక బోరులుఅన్ని నిలిచిపోతున్నాయని, ఎందరికో ఇబ్బంది కలిగే ఈ ప్లాంటేషన్‌ను ఆపించాలని విన్నవించారు. విజయనగరానికి చెందిన బొర్లె రాములయ్య విన్నవిస్తూ తనకు మున్సిపల్ వార్డు మెంబరు 4లో 2009లో ఇంటి స్థలం పట్టా ఇచ్చారని కాని ఆర్థిక సమస్య వలన ఇళ్లుకట్టుకోలేకపోయానని, ఇప్పుడు ఇళ్లు కట్టుకోవడానికి ప్రయత్నిస్తుంటే నా కుమార్తెతన పిల్లలతోకలసి వచ్చి ఈ స్థలం నాదని అంటూనాపై దౌర్జన్యం చేస్తూ కొడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. ఎల్.కోట గ్రామానికి చెందిన జి.అప్పలసూర్యనారాయణ మాట్లాడుతూ తను నివశించడానికి ఒక స్థలం కూడా లేదని, తాను రైల్వే గేటువద్ద పాక వేసుకొని నివశిస్తున్నానని తనకు ఒక చిన్న ఇంటి స్థలం ఇప్పిస్తే పాక వేసుకొని నివశిస్తానని విన్నవించారు.

ప్రజా వినతులు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్, జాయింట్ కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జెసి-2సీతారామారావు పరిశీలించగా వారికి డిఆర్‌ఓ డి.వెంకటరావు సహకారం అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్.ఎస్.లీలావతి, ఆత్మా ప్రాజెక్టుడైరెక్టర్ ఎం.ఆశాదేవి, జిల్లా డిజాస్టర్ ప్రాజెక్టు మేనేజర్, వికలాంగ శాఖ ఎడి బి.పద్మావతి, డిఎం అండ్ హెచ్‌ఓ డా.కె.విజయలక్ష్మి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులకు పాల్పడిన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



విజయనగరం - జిల్లాలోని సాలూరు పట్టణంలో మెంటాడ వీధిలో గల ముఖ్యమంత్రి ఆరోగ్య ఏకంద్రంలో పనిచేస్తున్న ఎఎన్ఎం ధరలక్ష్మిపై లైంగిక వేధింపులు జరపడంతో భరించలేక శనివారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని దీనికి పూర్తి బాధ్యులు ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రం నిర్వహించు సర్వీసు ప్రొవైడర్ వైఫల్యమే కారణమని సోమవారం కలెక్టర్ గ్రీవెన్సలో పలువురు ఫిర్యాదు చేశారు. గతంలో ఇదే వైద్య అధికారి వేధింపులకు పాల్పడుతున్న కారణంగా విధుల నుండి తొలగించారు. తొలగించిన అధికారిని మరలా విధుల్లోకి తీసుకోవడానికి గల కారణం ఏమిటో సర్వీసు ప్రొవైడర్ చెప్పాలని, అదే వైద్యాధికారిని నియమించడంతో వైద్యాధికారి వేధింపులు ఎక్కువయ్యాయని అధికారులు ఎవ్వరూ నన్ను ఏమి చెయ్యలేరని ప్రగల్బాలు పలుకుతూ సిబ్బందిని మానసికంగా లైంగిక వేధింపులకు గురి చేస్తున్న వైద్యాధికారి రఘుకుమార్‌పై కఠిన చర్యలుతీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు.

**పలు సమస్యలపై కలెక్టర్‌కు వైకాపానేతలు ఫిర్యాదు**

బుచ్చెన్నకోనేరు కరెంటు స్థంభాల సమస్య, బసవ తారక రామ కోలనీ(బిటిఆర్ కోలనీ) పారిశుద్ధ్య సమస్య కోసం గ్రీవెన్స్ సెల్ లో కలక్టరుకు అవనాపు విక్రమ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. దీనిపై కలక్టరుగారు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోమని మున్సిపల్ కమీషనర్, విద్యుత్ శాఖ అధికారులకి ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిన్నింటి చంద్రమౌళి, పిలకా శ్రీను, చందక రమణ, మహంతి గణపతి తదితరులు పాల్గొన్నారు.






## జిల్లాస్థాయి తైక్వాండో విజేతలు వీరే



విజయనగరం - ఈనెల29వ తేదీన పోలీసు ట్రైనింగ్ కాలేజీలో 13వ జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. జిల్లా ఓవరాల్ ఛాంపియన్ షిప్ మదర్‌థెరిసా తైక్వాండో క్లబ్ వారు మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు.

రెండవ బహుమతి బిపిఎం తైక్వాండో క్లబ్, మూడవ బహుమతి సాలూరు మండల తైక్వాండో క్లబ్ కైవసం చేసుకున్నారు. వీరికి బహుమతి ప్రధానం పిటిసి ప్రిన్సిపల్ రాజశిఖామణి, సెట్విజ్ సిఇఓ నాగేశ్వరరావు, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, కార్యదర్శి సిహెచ్ వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ వి.శ్రీనువాసరావు తదితరుల చేతులుమీదుగా బహుమతి ప్రధానం జరిగింది.

## ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు

### విజయనగరం జిల్లా ఎస్పీ జి. పాలరాజు



విజయనగరం : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. పాలరాజు సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహిం చారు. ఈ వ్యధవిభాగానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 30 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరిం చారు. ఈ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు, వాటిపై చర్యలు చేపట్టేందుకు సదరు ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపారు. గంట్యాడ మండలం పెదవేమలి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేస్తూ తనకు కొంత వ్యవసాయ భూమి ఉన్నట్లు, తన భూమిని అనుభవిస్తూ, తనను నిర్లక్ష్యం చేస్తున్నారని, వారి నుండి తనకు రక్షణ కల్పించాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ కుటుంబ సభ్యులను పిలిపించి, కౌన్సిలింగ్ చేయాలని, వినకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజయనగరం డిఎస్పీని జిల్లా ఎస్పీ ఆదేశించారు. విజయనగరం పట్టణానికి చెందిన అప్పయ్యమ్మ ఫిర్యాదు చేస్తూ తాను ఒక వ్యక్తికి రెండు సంవత్సరాల క్రితం లక్ష రూపాయిలు అప్పుగా ఇచ్చినట్లు, కానీ, వారు ఇంత వరకు అప్పుగా తీసుకున్న నగదును చెల్లించడం లేదని, న్యాయం చేయమని కోరారు. ఈ ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించిన ఎస్పీ పార్వతీపురం ఎఎస్పీని పూర్తిస్థాయి విచారణ చేపట్టి, డాక్యుమెంట్లును పరిశీలించాలని, ఫిర్యాదికి న్యాయం చేయాల్సిందిగా ఆదేశించారు. ఫిర్యాదుల విభాగంకు వచ్చే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని జిల్లా ఎస్పీ జి. పాలరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ జి. రామకృష్ణ, పోలీసు పిఆర్వో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## పోలవరాన్ని పూర్తి చేస్తా

పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష నిర్వహించారు. శాఖలవారీగా, వారంవారం లక్ష్యాలను నిర్దేశించుకుని పనులను పూర్తిచేయాలని సూచించారు. సీసీ రహదారులు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. పోలవరం...56.90% శాతం పూర్తి పోలవరం ప్రాజెక్టు పనులు ఇప్పటివరకూ 56.90% శాతం పూర్తయినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. ఏఏ పనులు ఏఏ మేరకు అయ్యాయో ముఖ్యమంత్రి చంద్రబాబే స్వయంగా వివరించారు. తవ్వకం పనులు 76.60%, కాంక్రీట్ పనులు 31.60%, కుడి ప్రధాన కాలువ 90%, ఎడమ ప్రధాన కాలువ 62.41%, రేడియల్ గేట్ల ఫ్యాబ్రికేషన్ 61.67%, కాఫర్ డ్యాం జెట్ గ్రౌంటింగ్ పనులు 93% పూర్తి చేశామని చంద్రబాబు తెలిపారు.

ప్రాజెక్టుల పరిశీలనకు...

త్వరలో ఈ సందర్భంగా ఇతర ప్రాజెక్టుల నిర్మాణ పనుల విషయమై సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ప్రాజెక్టుల పరిశీలనకు త్వరలో వస్తా...పనుల్లో జాప్యాన్ని సహించని హెచ్చరించారు. అలాగే ఆగస్టు కల్లా అడవిపల్లి రిజర్వాయర్‌ను పూర్తిచేసి, ప్రారంభించాలని సిఎం ఆదేశించారు. సంగం-నెల్లూరు బ్యారేజ్‌లను నిర్దేశిత సమయానికి నిర్మించాలని, తారకరామ తీర్థ సాగర్ వచ్చే ఏడాది మార్చి నాటికి సిద్ధం కావాలన్నారు. వైకుంఠపురం బ్యారేజ్, గోదావరి-పెన్నా అనుసంధానం తొలిదశ పనులకు టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని చంద్రబాబు సూచించారు.

రైతుల విషయమై...

సీఎం సూచనలు ఈ ఏడాది రైతు రథం కింద 12 వేల ట్రాక్టర్లు రైతులకు అందించాలన్నారు. అలాగే రైతులకు స్ప్రేయర్లు, టార్పాలిన్లను పంపిణీ చేయాలి. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేయాలని అధికారులను ఆదేశించారు. సమీప జలవనరుల ద్వారా పంటకుంటలు నింపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెయిన్ గన్లను వినియోగించి పంటలను కాపాడాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు.

## జీఎస్‌టీ తగ్గింపు ప్రతికూలాంశమే..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్థూల పన్ను ఆదాయంలో 16.7శాతం వృద్ధి సాధించాలని ప్రభుత్వం బడ్జెట్‌లో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే జీఎస్‌టీ వసూళ్లు చాలా ముఖ్యం. అయితే 2017 నవంబరు, 2018 జనవరిలో, తాజా జీఎస్‌టీ తగ్గింపు ప్రభుత్వ ఆదాయంపై ప్రతికూల ప్రభావాన్ని చూపించే అవకాశాలున్నాయి. ఈ తగ్గింపు ప్రభుత్వ ఆర్థిక ఏకీకరణ ప్రయత్నాలపై ఒత్తిడి తెచ్చే ప్రమాదం ఉంది అని మూడీస్ పేర్కొంది. వినియోగదారుల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని ఇటీవల 88 రకాల నిత్యావసర వస్తువులపై జీఎస్‌టీని తగ్గించిన విషయం తెలిసిందే. హస్త కళల వస్తువులు, వెదురు ఫ్లోరింగ్, హ్యాండ్‌బ్యాగ్‌లు, టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్‌మిషన్లు, రాతి వస్తువులు, శానిటరీ నాప్‌కీన్లు, చెప్పులు, వాటర్ హీటర్లు, వాటర్ కూలర్లు తదితర వస్తువులను ఉన్న శ్లాబుల నుంచి కింది శ్లాబులకు మార్చారు. తాజా పన్ను రాయితీల కారణంగా ప్రభుత్వం రూ.8000-10,000 కోట్ల మేర ఆదాయాన్ని కోల్పోనుంది.

## రైల్వే జోన్ అసాధ్యమని చెప్పలేదు

వైఫల్యాల్ని కప్పిపుచ్చుకునేందుకు భాజపా, కేంద్రంపై బురద జల్లుతోందని ఆరోపించారు. మీడియాలో కూడా అదే తరహాలో వార్తలు రావటంపై కన్నా అసహనం వ్యక్తం చేశారు. పత్రికలకు భాజపాపై ఎందుకంత కోపమని ప్రశ్నించారు. కడప ఉక్కు పరిశ్రమ విషయంలోనూ ఇలాంటి ప్రచారమే జరిగిందని కన్నా అన్నారు.

## ఉక్కుపాదం మోపుతా

జాయింట్ సీపీ దాడి నాగేంద్ర కుమార్, పలువురు పోలీసు ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడికి రాకముందు విశాఖపట్నం ఏజెన్సీలో తాను పని చేసినట్లు తెలిపారు. చింతపల్లి ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన అక్కడ శాంతిభద్రతలు నెలకొల్పి మంచి అధికారిగా అందరి మన్ననలు పొందడం విశేషం. అనంతరం ఆయన విశాఖలో సీపీ హెూదాలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ విషయమై సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది. సమర్థుడు, ముక్కు సూటి వ్యక్తి, కొత్త సీపీ మహేష్ చంద్ర లడ్డా రాకతో నగరంలో పోలీసు వ్యవస్థ మరింత బలపడి నేరాలు సంఖ్య తగ్గు ముఖం పడుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కాపు రిజర్వేషన్లపై మోదీని ఒప్పించాలి

లీగల్ స్క్రూట్నీలో కూడా నిలబడేలా కాపు రిజర్వేషన్ బిల్లు రూపొందించామన్నారు.

రాష్ట్ర పరిధిలో చేయాల్సింది చేసి..

కాపు రిజర్వేషన్ల అమలుకు కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్నామని స్పష్టం చేశారు. రాజధాని కట్టకుండా చేస్తానని పవన్ ఎలా అంటున్నారని కళా దుయ్యబట్టారు. రాజకీయాల్లో ప్రవేశించే ముందు విధి విధానాలు చెప్పడం పార్టీ ఆనవాయితీ అని, గానీ పార్టీ పెట్టి నాలుగేళ్లైనా జనసేన తన విధి విధానాలను ప్రకటించిందా? అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర వెనుకబడి ఉంటే అభివృద్ధి చేస్తామని చెప్పాలి కానీ విష బీజాలు నాటడం సరికాదని హితవు పలికారు. రాజధానిని ఆపేస్తామనే రీతిలో పవన్ మాట్లాడ్డం సరికాదని సూచించారు.

## ముద్రగడ వ్యాఖ్యలు బాధకలిగించాయి

ఉందన్నారు. ముద్రగడ ఉద్యమం తర్వాతే చంద్రబాబుకు కాపులు గుర్తొచ్చారని మండిపడ్డారు. కాపు రిజర్వేషన్లపై బీసీ కమిషన్ వేసి రిపోర్ట్‌ను పరిశీలంచకుండా హడావుడిగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారన్నారు. కాపురిజర్వేషన్లపై బీసీ కమిషన్ ఛైర్మన్ నివేదిక ఇవ్వలేదని, విడివిడిగా నివేదికలు ఇచ్చే అధికారం ఎవ్వరికి లేదని ఛైర్మనే చెప్పారని అంబటి గుర్తుచేశారు.

ఈ అంశంపై కేవలం ముగ్గురు సభ్యులు ఇచ్చిన రిపోర్టునే కేంద్రానికి పంపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉన్న నిధులనే కాపులకు ఇవ్వలేకపోయారని ధ్వజమెత్తారు. ముద్రగడ ఆమరణ దీక్షకు దిగితే తలుపులు పగలగొట్టి ఆయన కుటుంబ సభ్యులను పోలీసులు కొట్టుకుంటు లాక్కెళ్లారని, ఆ సమయంలో ఆయనకు అండగా నిలబడిన వ్యక్తి వైఎస్ జగనే అని గుర్తుచేశారు. తుని ఘటనలో ముద్రగడ, బొత్స సత్యనారయణ, భూమన కరుణాకర్ రెడ్డి, తనపై కేసులు పెట్టారని, కాపు రిజర్వేషన్ల కోసం దివంగత నేత దాసరి నారాయణ రావు నేతృత్వంలో తమంతా పోరాడామన్నారు. కాపు ఉద్యమానికి అండగా ఉన్న పార్టీ వైఎస్సార్‌సీపీనే అని, ఈ అంశం గురించి మాట్లాడే నైతిక అర్హత చంద్రబాబుకు లేదన్నారు.

# 6న గుంటూరులో 'పొలికేక'

### - దళితహక్కుల పర్యరక్షణే ధ్యేయం

### - విసికె పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం : ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ నెల 6న గుంటూరులో 'పొలికేక' బహుజన చైతన్య మహాసభను నిర్వహిస్తున్నట్లు విసికె పార్టీ (విముక్తి చిరుతుల కక్షి) ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ జార్జ్ బంగారి తెలిపారు. సోమవారం డాబాగార్డెన్స్ వి.జె.ఎఫ్. ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తొలుత పలువురు ప్రముఖుల చేతులమీదుగా మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బంగారి మాట్లాడుతూ దళితుల హక్కులను ఆయా ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. న్యాయవ్యవస్థ సైతం ఈ అంశాలలో సరిగ్గా స్పందించడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పరిరక్షించుకునే సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలు ప్రస్తుత చట్టాలను పూర్తి స్థాయిలో అమలుచేయాల్సిందేనన్నారు. దళితుల హక్కులు పరిరక్షణకు ప్రతిఒక్కరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు. వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎస్. దుర్గారావు మాట్లాడుతూ గుంటూరులో జరిగే మహాసభకు విసికె పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు తిరుమావలవన్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, విశిష్ట అతిథిగా గద్దర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, వినోద్‌కుమార్, శివప్రసాద్ తదితరులంతా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీనవర్గాలకు చెందినవారంతా హాజరుకావాలని విసికె ప్రతినిధులు కె. రామచంద్రరావు, లక్ష్మణరావు, వి.యన్. మూర్తి, మామమహానాడు జిల్లా అధ్యక్షురాలు దీప్తి తదితరులంతా పిలుపునిచ్చారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని
# ప్రైవేటు సంస్థలకు అప్పగించొద్దు

### మంత్రి గంటా ఇల్లు ముట్టడి .. అక్రమంగా కార్యకర్తల అరెస్టు



విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల మధ్యాహ్న భోజనం పథకంలో క్లస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. విశాఖ జిల్లాలో చోడవరం, కె.కోటపాడు, భీమిలి, సంహాచలం, పెద్దగంట్యాడ, అచ్యుతాపురం, తాళ్ళపాలెం, ఎస్.రాయవరం, నర్సీపట్నం మొత్తం 9 మండలాలు. నవప్రయాస అనే స్వచ్ఛంధ సంస్థ (సంస్థవారు ఢిల్లీ రాష్టానికి చెందినవారు) వీరు తీసుకున్నారు. ఒక మండలంలో 20 కిలోమీటరు పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలు క్లస్టర్‌లో ఉన్నాయి. వీటన్నింటికీ ఒకే ప్రాంతంలో వంటశాలను ఏర్పాటు చేసి మిషన్‌ల ద్వారా వండిన ఆహార పదార్ధాలను సరఫరా చేయనున్నారు. ఇప్పటికే ప్రైవేటు వారు నిర్వహిస్తున్నచోట (మంగళగిరి, తుళ్ళూరు, తాడేపల్లి, గాజువాక, రాజమండ్రి)అహారం నాణ్యత లేకపోవడంతో పిల్లలు తినడంలేదు. మంగళగిరి, తూలూరు ప్రాంతాలలో సాంబారులో బంగాళదుంపలు ఉడకుబెట్టి కూరలు వండుతున్నారు. గతంలో మన విశాఖ జిల్లా గాజువాక ప్రాంతంలో నాంది సంస్థ వంట సరిగలేదని పేపర్లో ప్రకటించారు. అక్షయపాత్ర వారు తెల్లవారు జామున 4 గంటలకు వండిన భోజనం ఉదయం 9 గంటలకు పాఠశాలలకు చేరుస్తున్నారు. పిల్లలు భోజనం చేసేది మధ్యాహ్నం 12:30 గంటలకు కావున వారు తెచ్చే ఆహారం చల్లారిపోవడం, పాచిపోవడంతో పిల్లలు తినకుండా చెత్త బుట్టలలో పడేస్తున్నారు. తెల్లవారు జామున వండిన ఆహార పదార్ధాలు చల్లారిపోవడంతో ఏ రకంగాను పోషక విలువలు వుండవు. పైగా అక్షయపాత్ర వారు ఆధ్యాత్మిక సంస్థ కావడంతో కోడి గుడ్డు పెట్టరు. ఒకపక్కన సుప్రీంకోర్టు పాఠశాలలోనే వేడివేడిగా ఆహర పధార్ధాలు వండిపెట్టాలని చెప్పింది. కావున గత 15 సంవత్సరాలు ఈ పథకంలో పనిచేస్తున్న వర్కర్ల ఉపాధిని తొలగించవద్దని కోరుకుంటున్నామని వర్కర్లు కోరారు. ఈ పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించవద్దని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విధ్యార్థుల మెనూ చార్జీలు పెంచాలి. 2007 నుండి పథకంలో పనిచేస్తున్న వర్కర్‌కు రూ 1000/-ల వేతనం మాత్రమే ఇస్తున్నారు. కనీస వేతనం అమలు చేయాలి. పథకం అమలుకు కనీస మౌలికసదుపాయాలు కల్పించాలి. వంట గ్యాస్ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో వంట ఏజెన్సీలకు అందించాలి. వంట ఏజన్సీలకు బిల్లులు, వేతనాలు ప్రతినెలా ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

ఈ పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని, విద్యార్థులకు ఇచ్చే మెను చార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. వర్కర్లకు, హెల్పర్లకు కనీస వేతనం ఇవ్వాలి. బిల్లులు, వేతనాలు ప్రతి నెలా 5వ తేదీలోపు చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. గుర్తింపు కార్డులు యివ్వాలి. హైస్కూల్‌లో పని చేస్తున్న కార్మికులకు 8 నెలల పెండింగ్ బిల్లులు చెల్లించాలని వారు పేర్కొంటున్నారు. పథకం అమలుకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, హైస్కూలులో పనిచేస్తున్న (9, 10 తరగతి) వర్కర్లకు బడ్జెట్ కేటాయించి వేతనం ఇవ్వాలని, ప్రమా బీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గొలుగొండ మండలంలో 2017 అక్టోబర్, నవంబర్, డిశంబర్ 3 నెలల కోడిగుడ్ల బిల్లులు (రూ.5లక్షల రూ.లు) వెంటనే చెల్లించాలని కోరుతున్నారు.

గంటా శ్రీనివాసరావుకు కనీసం మెమోరాండం ఇవ్వకుండానే పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఇల్లు ముట్టడి చేశారు. జిల్లా నలులమూలల నుండి దాదాపు 4వేల మంది మహిళలు పాల్గొన్నారు. అరెస్టయిన వారిలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు స్వరూప రాణి, జి.వరలక్ష్మి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్.అరుణ, మంగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నమ్మక ద్రోహులకు
# ప్రజలే బుద్ధి చెప్పాలి

■ అబద్ధాల బిజెపిని నిలదీయండి
■ రాష్ట్ర గొర్రెల, మేకల ఫెడరేషన్ డైరెక్టర్ మరియు 37వ వార్డు టిడిపి అధ్యక్షుడు గంకల అప్పారావు



కంచరపాలెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు 37వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర గొర్రెల, మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు ఆధ్వర్యంలో నగరదర్శిని (నగర వికాసం ) 1500 రోజులు చంద్రబాబు పాలన అభివృద్ధి ,సంక్షేమ పధంలో ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని 37 వార్డు పరిధి బూత్ నెంబర్ 223, నీలకంఠ నగర్ గ్రామంలో ప్రారంభించారు. ముందుగా స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం ప్రజలను , కార్యకర్త లను ఉద్దేశించి గంకల అప్పారావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలన 1500 రోజులు పూర్తి చేసిన సందర్భంగా అవకాశం ఇచ్చిన ప్రజలకు అయన అభినందనలు తెలియజేసారు.

హేతుబద్ధత లేకుండా జరిగిన రాష్ట్ర విభజనలో 16 వేల కోట్ల లోటు బడ్జెట్ ,22 మిలియన్ల యూనిట్లు విద్యుత్ కొరతతో ,నెత్తిన అప్పులు పెట్టి కాంగ్రెస్ ,బీజేపీలు కలిసి రాష్ట్ర విభజన చేశాయి .ఢిల్లీ ని తలదన్నే రాజధానిని రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్ ఇస్తామని నమ్మించి మోసంచేసిన ప్రధాని నరేంద్ర మోదీపై ధర్మపోరాట దీక్ష చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మద్దతునివ్వాలని ,బీజేపీకి మద్దతునిస్తున్న విపక్షపార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని అయన పిలుపునిచ్చారు . రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్‌లు ,డ్వాక్రా రుణమాఫీ ,చంద్రన్న బీమా ,ఎన్టీఆర్ వైద్య సేవ ,చంద్రన్న పెళ్లి కనుక ,అన్న క్యాంటీన్ లు ,అందరికి ఇళ్లు ,చంద్రన్న కానుకలు ( క్రిస్టమస్, రంజాన్ ,సంక్రాంతి ), బీసీ, ఎస్సీ, ఏస్టీ , మైనారిటీ సంక్షేమము ,కాపు ,బ్రాహ్మణ ,వైశ్య సంక్షేమము, తదితర పధకాలపై అయన ప్రజలకు వివరించారు .అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలద్వారా ప్రచారం చేసి వారికి గల స్థానిక సమస్యలను అడిగితెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్ష ,కార్యదర్సులు ,బూత్ స్థాయి కార్యకర్తలు ,సేవామిత్రులు ,విశాఖ అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అవల నారాయణ స్వామి ,బూత్ కన్వీనర్ సుంకాన శకుంతల, యాగాటి ఆదిలక్ష్మి ,సిరసపిల్లి సత్యనారాయణ రాజు ,రొంగలి మహేశ్వరరావు, వడ్డె సత్యరనారాయణ ,గుమ్మడి కుమారస్వామి ,మొర్థ రాజారావు , అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంబంధాల పాత్ర కీలకం

### కెనడా వర్సిటీ ఆచార్యులు శివ ప్రసాద్



ఆంధ్రవిశ్వవిద్యాలయం: అమెరికా, కెనడా దేశాలలో ప్రజా సంబంధాల పాత్ర ఎంతో కీలకంగా నిలుస్తుందని కెనడాలోని నిపిస్సింగ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ సంచాలకులు ఆచార్య శివ ప్రసాద్ రవి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ జర్నలిజం విభాగంలో ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. పై రెండు దేశాలలో ప్రజా సబంధాల నిపుణులకు ఎంతో డిమాండ్ ఉందన్నారు.

భారత దేశం ప్రజా సంబంధాల నైపుణ్యాలను అందిపుచ్చుకోవడం ఎంతో అవసరమన్నరు. అమెరికా, కెనడా దేశాలలోని సంస్థలు, పరిశ్రమలు పబ్లిక్ రిలేషన్స్‌కు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తాయన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన పలు కీలక శాఖల్లో సైతం ప్రజా సంబంధాల పాత్ర విస్తృతం అవుతోందన్నారు. దీని ప్రాముఖ్యతను గుర్తించి ప్రభుత్వం పిఆర్ నిపుణులను విభిన్న శాఖలలో వినియోగించడం జరుగుతోందన్నారు.

కార్యక్రమంలో విదేశా భాషల అధ్యయనం విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు చల్లా క్రిష్ణవీర్ అభిషేక్, బివికె చైతన్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆచార్య శివ ప్రసాద్‌ను సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

## ఆధునిక జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఆధునిక జ్ఞానాన్ని, నూతన ఆవిష్కరణలకు సంబంధించిన సమాచారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ రసాయన శాస్త్ర విభాగ సమావేశ మందిరంలో నిర్వహించిన ఒక రోజు సదస్సు 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఇనార్గానిక్ అండ్ అనలిటికల్ కెమిస్ట్రీ' ని ఆయన ప్రారంభించారు. విభాగ ఆచార్యురాలు పి.వాణి పదవీ విరమణ పురస్కరించుకుని ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ వర్తమాన ఆవిష్కరణలు, అభివృద్ధి దశలను పరిశోధకులు, విద్యార్థులకు చేరువ చేయడానికి సదస్సులు వేదికగా నిలవాలన్నారు. ఆచార్యులు పదవీ విరమణ తరువాత సైతం విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకాన్ని అందించాలన్నారు. వారి మేధస్సు, నిపుణతను విభాగ ప్రగతికి వినియోగించాలని సూచించారు.కార్యక్రమంలో ఐఐటి భువనేశ్వర్ ఆచార్యులు వి.ఆర్ పెద్దిరెడ్డి, ఐఐసిటి శాస్త్రవేత్త డాక్టర్ ఎల్.గిరిబాబు, ఎం.శరత్ బాబు తదితరుఖులు ప్రసంగించారు.

కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ సంచాలకులు ఆచార్య ఆర్.మురళీకృష్ణ, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, ఆచార్య బసవయ్య, సిద్దయ్య, శ్యామల, శైలజ, శివరావు, కె.వి రమణ, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన ముగింపు వేడుకలో భాగంగా ఆచార్య వాణిని ఘనంగా సత్కరించారు.

# రానున్నది జగనన్న ప్రభుత్వం

■ సమస్యలన్నీ తీరిపోతాయ్
■ వైకాపా సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం: రాబోయేది జగనన్న రాజ్యమే. అందరూ ధీమాగా ఉండండి. మీ సమస్యలన్నీ తీరిపోతాయి అని వైకాపా సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. జగన్ పాదయాత్ర చేపడుతూ అందరి సమస్యలు తెలుసుకుంటున్నారని, ప్రజలు వైకాపాకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సీఎం అయిన వెంటనే జగనన్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని అన్నారు.

సోమవారం తూర్పు నియోజకవర్గంలో పర్యటించారు. ఆ వార్డులో కొండపై గల ఎస్సీ కాలనీ, పరిసర ప్రాంతాలు పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తమ నాయకుడు వంశీకృష్ణను కలిసినపుడు తామెదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. ఆ వార్డు ప్రజలు కొండకొండప్రాంతాలలో నివాసముండడం వలన ఈ వర్షాకాలం ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తమకు తెలియదని విచారిస్తున్నామని అన్నారు. తాము నివాసముంటున్న ప్రాంతాలకు పట్టాలు ఇప్పటి వరకు లేవని, చీకటి రాత్రులలో ఆ ప్రాంతంలో విషపు క్రిములు సంచరిస్తున్నాయని వాపోయారు. తమ ప్రాంతానికి సరియైన డ్రైనేజీ లేకపోవడం వలన వర్షపు నీరు అస్తవ్యస్తంగా ప్రవహించి తమ ఇళ్లలోకి వర్షపు నీరు, పాములు తదితరములు వచ్చి భయభ్రాంతులకు గురి అవుతున్నామని అన్నారు.

కావున డ్రైనేజి సమస్యను పరిష్కరించి కాలువలు నిర్మించాలన్నారు. పింఛన్లు లేకపోవడం వలన తామెంతో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు విన్నవించారు. ఇందుకు వంశీకృష్ణ శ్రీనివాస్ స్పందిస్తూ త్వరలో జగనన్న ప్రభుత్వం రాబోతోందని, ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం వారి పనులు చేసుకోవడానికే సమయం సరిపోతున్నదే కాని ప్రజల సమస్యలు పట్టించుకోవడం మానేసారని అన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ సమస్యలు తీర్చడానికి తప్పక కృషి చేయగలవాడనని చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు, ఎ. గిరి, రమణమూర్తి, బొర నరసింహారెడ్డి, సన్యాసిరావు, (నారాయణరావు, ఎస్.సి. ప్రెసిడెంట్) జోషిలా, రత్నం, కర్రి శ్రీను, వెంకట లక్ష్మి, సత్తిబాబు, బ్యాంకు శ్రీను, రాజేష్, నల్ల రవి, శ్రీధర్, లక్ష్మణ్, రాజారావు, రవికుమార్, డి. శ్రీను, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 40 వేల మందికి ఎల్‌ఎల్‌ఆర్ జారీ

### గీతం మేళాలో డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వెల్లడి



సాగర్‌నగర్: రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా విశాఖ జిల్లాలో ప్రారంభించిన లైసెన్స్ మేళా ద్వారా గడిచిన 10 నెలల కాలంలో 40 వేల మందికి ఎల్‌ఎల్‌ఆర్‌లు జారీ చేశామని విశాఖ డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ బి.వెంకటేశ్వర రావు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ఎల్‌ఎల్‌ఆర్ మేళా 'కు ఆయన హజరై విద్యార్థులకు పరీక్షల అనంతరం లెర్నింగ్ లైసెన్స్‌లను అందజేశారు. గ్రామ పంచాయితీలతో పాటు విశాఖలోని 10 ఏజెన్సీ మండలాలో సహితం ఈ మేళా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాలో 90 శాతం మంది ఏ విధమైన వాహన లైసెన్స్‌లు లేకుండా గతం 20 సంవత్సారాల నుంచి వాహనాలను నడుపుతున్నట్లుగా గుర్తించామన్నారు. గ్రామిణ ప్రాంతాలలో పోల్చితే పట్టణ ప్రాంతంలో వాహనాలు నడుపుతున్న మహిళల సంఖ్య 30 శాతంగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లాలో తాము చేపట్టిన లైసెన్స్ మేళా విజయవంతం కావడంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో గ్రామపంచాయితీ స్థాయిలో లెర్నింగ్ లైసెన్స్ మేళా నిర్వహించాలని నిర్ణయిచిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరుకు 300 'మేళా' లను నిర్వహించామన్నారు.

కార్యక్రమానికి హజరైన గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ రహదారిపై ప్రయాణంలో భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని, హెల్మెట్ ధరించడం, సెల్‌ఫోన్ వాడకుండా వాహనాలను నడపడం ముఖ్యంగా పాటించాలని విద్యార్థులకు సూచించారు.

రవాణాశాఖ అధికారి వి.హెచ్.ఖాన్ మాట్లాడుతూ లైసెన్స్‌ల జారీ ద్వారా రహదారిపై బాద్యతతో, భద్రతలో ప్రయాణించాలని చెప్పడం తమ అభిమతం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 25 శాతం ప్రమాదాలు నివారించగలగామన్నారు. మితిమిరిన వేగంలో ప్రయాణించే వారిని గుర్తించడానికి 15 స్పీడ్ గన్‌లను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. కాగా గీతంలో జరుగుతున్న ఎల్‌ఎల్‌ఆర్ మేళాకు 640 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేయించుకున్నారని విద్యార్ధి వ్యవహారాల విభాగం డైరక్టర్ కె.వీరభద్రం తెలిపారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, విద్యార్ధి వ్యవహారాల విభాగం డిప్యూటి డైరక్టర్లు డాక్టర్ ఎన్.వేణుగోపాల్, డాక్టర్ కె.వి.ఎన్. సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదు



పెందుర్తి : పెందుర్తి నియోజకవర్గం ముత్యాలమ్మ పాలెం గ్రామం , పరవాడ మండలం లో జనసేన సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పెందుర్తి నియోజక వర్గ జనసేన నాయకుడు వేగి దివకర్ ముఖ్య అతిధిగా తమ్మిరెడ్డి శివశంకర్ (రాష్ట్ర జనసేన ఉత్తరాంధ్ర ఇన్ చార్జి) పాల్గొన్నాను. అప్పలరాజు ఆధ్వర్యం లో జేరిగిన ఈ కార్యక్రమంలో నాతో పాటు మొటురు సన్యాసి నాయుడు, గోపి గారు, శివ గారు , రాఘవరావు గారు, మహిళా నేతలు మరియు సేవాదళ్ సభ్యులు శ్రీను,శివ, శ్రీకాంత్, మహేష్ తో పాటు జన సేన పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

### డయల్ యువర్ కమిషనర్‌కు 12 ఫిర్యాదులు

విశాఖపట్నం :- జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 12 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి మూడు, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి రెండు, ఆరవజోన్‌కు సంబంధించి మూడు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.



# విజయభాను సంపాదకీయం

## ప్రభుత్వ పనితీరు భేష్

రాష్ట్రంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ప్రత్యేకతను చాటుకుంటూ ప్రశంసలు అందుకుంటున్నాయి. రెండు పడక గదుల ఇండ్ల పథకానికి కూడా అదే స్థాయిలో ప్రశంసలు లభిస్తున్నాయి. ముఖ్యంగా వాటి రుపకల్పనలో చూపిన నిబద్ధత, పనులు వేగవంతంగా జరుగుతున్న తీరు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నది. నిబద్ధత, త్యాగనిరతితో చేసే పని ఏదైనా ప్రపంచం మెచ్చే పని అవుతుందన్నది మరోసారి రుజువైంది. అన్నివర్గాల ప్రజలు స్థల కాలాలకు అతీతంగా అక్కున చేర్చుకొని ఆరాధిస్తారని తేటతెల్లమవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలతో పాటు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకం అమలవుతున్న తీరు, దాని స్ఫూర్తికి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలోనే పేదలకు గృహవసతి కల్పించటంలో నిధులు సమీకరించి అందరికీ ఆదర్శంగా నిలిచిన జీహెచ్‌ఎంసీకి కేంద్రం నజరానా ప్రకటించటం ముదావహం. దీనిలోభాగంగా జీహెచ్‌ఎంసీకి ప్రోత్సాహకంగా 26 కోట్లు ప్రకటించింది. యూపీ రాజధాని లక్నోలో ట్రాన్స్‌ఫార్మింగ్ అర్బన్ ల్యాండ్‌స్కేప్ అంశంపై శుక్ర, శని వారాల్లో రెండ్రోజుల సదస్సు జరుగుతున్నది. ఈ సందర్భంగా అనేక పథకాల అమల్లో, ఫలితాలు సాధించటంలో, నిధులు సమకూర్చుకోవటంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తున్నది. ఈ సందర్భంగా నగర మేయర్ బొంతు రామ్మోహన్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ నగదు పురస్కారం అందుకోవటం హర్షణీయం. లక్నో సదస్సులో స్మార్ట్‌సిటీలు, అమృత్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన తదితర పథకాలు వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న తీరు, వాటి ఫలితాలపై విస్తృతంగా చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో అమలవుతున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకంపై ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేస్తుండటం మనకు దక్కిన గౌరవంగా భావించాలి. అలాగే ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సవాళ్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. పథకాలు, వినూత్న పథకాల అమలు కోసం స్వయం సమృద్ధి సాధించే దిశలో వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి ప్రణాళిక ప్రాజెక్టు కోసం మున్సిపల్ బాండ్లను జారీ చేసి 200 కోట్ల రూపాయలను సమీకరించుకోవటం ప్రధాని మోదీని అమితంగా ఆకర్షించింది. పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా డబుల్ బెడ్‌రూమ్ ఇంటిని పొం దిన హైదరాబాద్ సింగం చెరువు తండావాసి పీరునాయక్ దంపతులతో ప్రధాని మాట్లాడటమే కాదు, లక్నో సదస్సులో తమ అనుభవాలను పం చుకోనుండటం హర్షణీయం. స్వాతంత్ర్యానంతర కాలంలో ఏడు దశాబ్దాలుగా పేదలకు గృహవసతి గురించి ఆలోచించని ప్రభుత్వం ఏదీ లేదు. అనేక పాలక ప్రభుత్వాలు వివిధ పేర్లతో పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చే పథకాలకు రూపకల్పన చేశాయి. ఆ క్రమంలో నిన్నమొన్నటి ఇందిరమ్మ ఇండ్లు మొదలుకొని నేటి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం దాకా అనేక పథకాలు ఉనికిలోకి వచ్చాయి. అదేంటో కానీ పేదల ఇండ్లు అంటే మనుషులకు నివాసయోగ్యంగా లేవంటే అతిశయోక్తి కాదు. ఎక్కడో ఊరికి దూరంగా కనీస అవసరాలు తీరనిచోట ఇండ్ల పేరిట పిచ్చుక గూళ్లను నిర్మించి మమ అనిపించారు. అలాంటి ఇండ్లన్నీ ఇప్పటికీ పురా అవశేషాలుగా కనిపిస్తాయి. ఈ విధానానికి విరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆత్మగౌరవాన్ని నిలిపేవిధంగా రెండు పడక గదుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిం ది. 2022 నాటికి రాష్ట్రంలోని అర్హులందరికీ రెండు లక్షల అరువై వేల ఇండ్లను నిర్మించి ఇచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నది. ఇప్పటికే హైదరాబాద్ నగర పరిసరాల్లో 13 వేల ఇండ్లు, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నిర్మించిన ఇండ్లను కలిపితే 40 వేల ఇండ్లను నిర్మిం చి పేదల జీవితాల్లో వెలుగులు నింపింది. దారిద్ర్యరేఖకు దిగువన రెక్కాడితే గాని డొక్కాడని జీవితాల్లో సొంత ఇంటి కలను నిజం చేసిన ఆనందం, ఆత్మగౌరవం ఏ రీతిన ఉంటుందో మన పీరునాయక్, జ్యోతి దంపతులు దేశవాసులకు వివరించి మన ప్రతిష్టను ఇనుమడింపజేయనుండటం మనందరికి దక్కిన గౌరవంగా భావించాలి. రాష్ట్రంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ప్రత్యేకతను చాటుకుంటూ ప్రశంస లందుకుం టున్నాయి. రెండు పడక గదుల ఇండ్ల పథకానికి కూడా అదే స్థాయిలో ప్రశంసలు లభిస్తున్నాయి. ముఖ్యంగా వాటి రుపకల్పనలో చూపిన నిబద్ధత, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నది.

## మూడు ట్రైకారు ఋణములు పంపిణీ

అనంతగిరి : కాశీపట్నం యస్ బి ఐ బ్యాంకు పరదిలో మూడు ట్రైకారు ఋణములు ద్వారా అనంతగిరి పశువైద్యాధికారి అనిల్ పర్య వేక్షణలో ముగ్గురుకు 1. కొత్తూరు పంచాయతీ శెట్టి శివాజీ శివలిగపురం గ్రామం 2. గుమ్మకోట పంచాయతీ భీమవరం గ్రామం .దూరులక్ష్మి 3. గుమ్మకోట పంచాయతీ భీమవరం గ్రామం బిడ్డభవాని ముగ్గురు కు మేకలు యూనిట్లు కాశీపట్నం బ్యాంకు ఫీల్డ్ అధికారి సురేష్ పంపిణీ చేసారు. ఒకయూనిట్ ధర లక్షరుపాయలు ప్రభుత్వం అరవై వేలరుపాయలు సబ్సిడీ ఇస్తుందని మిగతా నలభైవేలరుపాయలు బ్యాంకు ఋణము ఇస్తుందని కనుక ఋణము పొందిన గిరిజనులు సక్రమముగా ఋణము చెల్లించాలని అన్నారు ఈ కార్యక్రమములో అనంతగిరి ఎమ్పీపి గుజ్జెలపైడితల్లి గుమ్మకోట ఎమ్పీటీసీ కొర్రకొండమ్మ పెరుమాళ్ల అప్పలస్వామి ఇన్సూరెన్సుఅధికారి వెకటేశ్వర్రావు పాల్గొన్నారు.

## బిబి.పట్నం రహదారికి నిధులు విడుదల

రోలుగుంట : గొలుగొండ మండలం ఏటిగైరంపేట నుంచి వయా రోలుగుంట మండలం రత్నంపేట, బిబి.పట్నం, వడ్డిప వరకు తారురోడ్డు అభివృద్ధికి ప్రభుత్వం రూ.2కోట్లను విడుదల చేసిందని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు గండి సింహాద్రి, గుములూరు చంద్రమౌళిలు పేర్కొన్నారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు ఈ నిధులు మంజూరు చేయించారని వారు తెలిపారు.

## తిరుమల తిరుపతి దివ్యదర్శన యాత్రకు ఉచిత బస్సులను ప్రారంభించిన జెడ్పీటీసీ సత్యనారాయణ



సబ్బవరం: మండల కేంద్రంలో తిరుమల తిరుపతి దివ్యదర్శనానికి పేదవారికి ఉచితంగా 5 బస్సులను జెడ్పీటీసీ గేదెల సత్యన్నారాయణ ప్రారంభించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం నిరుపేదలకు తిరుమల తిరుపతి దివ్య దర్శనానికి ఉచితంగా బస్సు సర్వీసులందిస్తుందని అన్నారు. ముందుగా దరఖాస్తు చేసుకునే పేదలకు ఈ సర్వీసు ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇటువంటి పేదవారి కోసం చేయ లేదని అన్నారు. నేడు 200మంది భక్తులు శ్రీవారి దర్శనానికి వెళ్తున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో మిడతాడ మహలక్ష్మి నాయుడు, కొటాన అప్పారావు, పల్ల తాతారావు, పల్ల సన్యాసిరావు, గజ్జి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్స్‌కు సన్మానం



భీమునిపట్నం : భీమిలి న్యాయవాదులు సంఘం అద్యక్షులు ఎన్ జనార్ధనరావు, కార్యదర్శి వెంకటేశ్వర రావు పాత్రుడు ఆద్వర్యంలో స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్స్ గా ఎన్నికయిన న్యాయవాదులు పి.నర సింగరావు, కె.కృష్ణమోహన్, బైపా అరుణ్ కుమార్, రామజోగేశ్వరరావు లను సోమవారం భీమిలి బార్ అసోసియేషన్ సభ్యులు ఘణంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ మమ్మలి గెలిపించి స్టేట్ బార్ కౌన్సిల్ కు పంపినందుకు భీమిలి బార్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. భీమిలి బార్ కి అన్నివిదాల సహాయ సహకారాలు అందిస్తామని వారు అన్నారు. ఇందులో భీమిలి బార్ సినియర్ న్యాయవాదులు గౌతమ్, పి.వెంకటేశ్వర రావు, పి.భరద్వాజ్, పార్వతీశం, వాయునందన్,శివ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్నబీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నం : తగరపువలస జోన్ 5వవార్డు సుఖీభవ లేఅవుట్ లో మృతి చెందిన చిల్లా మురళి భార్య వరలక్ష్మికి చంద్రన్నభీమా తక్షణ సహాయం క్రింద ఐదువేలు తగరపువలస డివి జన్ టీడీపీ అధ్యక్షులు కొప్పల రమేష్ అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చంద్రన్నభీమా ప్రతీ ఒక్కరూ కట్టాలని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీరు.ఆదిబాబురెడ్డి, సరగడ నరసింగ రావు, తమ్మిన సూరిబాబు,రవ్వ .వెంకటరావు, చిలకానరసింగరావు, భీమామిత్ర పోతిన వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసి ప్యాకేజి కోసం పూడిమడక మత్స్యకారుల ఆందోళన



అచ్యుతాపురం: ఏపిఐఐసి ప్యాకేజి కోసం పూడిమడక మత్స్యకారులు అధికారులు, కార్యాలయాలు, బ్యాంకులు చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నా కనకరిచే నాధుడే లేరని జనసేన పార్టీ యలమంచిలి నియోజకవర్గ క్రియశీల సభ్యుడు మేరుగు ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన మత్స్యకారులతో కలిసి అర్హులైన మత్స్యకారులందరికి ఏపిఐఐసి ప్యాకేజిని వెంటనే ఇవ్వాలని, మీ కోసంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పూడి మడకలో ఇంకా ఏపిఐఐసి ప్యాకేజి రావల్సిన వారు 1200మంది పైగా ఉన్నారు. వీళ్ళంతా ప్యాకేజి రాక ఆందోళన చెందుతున్నారు. ఒప్పందం అయిన తేదీకి 18 ఏళ్ళు నిండిన వారందరికి ప్యాకేజీ అమలు చేయాలన్నారు. ప్యాకేజి పంపిణీ జాప్యంతో మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. అలాగే ఇప్పటివరకు ఏపిఐఐసి ప్యాకేజి తీసుకున్నవారి జాబితాను ఇవ్వాలన్నారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో మేరుగు రవిప్రసాద్, చేపల కాసుబాబు, కాశీ రమణ, దిలీప్, మహేష్ తదితరులు ఉన్నారు.

## గంగవరం రోడ్డు విస్తరణకు అధికారులు చొరవ చూపాలి



గాజువాక: పెదగంట్యాడ మండలం పరిధి గాంధీ విగ్రహం జం.నుంచి గంగవరం రోడ్డు గాంధీ జంక్షన్ వరకు అత్యంత రద్దీగా ఉన్న గంగవరం రోడ్డు విస్తరణకు అధికారులు చొరవ చూపాలని గాజువాక జోనల్ కార్యాలయంలో జోన్-5 జెడ్సీ ఛక్రదరరావును సోమవారం స్థానికులు కలిసి సమస్యలను వివరించి వినతి పత్రాన్నిఅందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాన్ ప్రకారం 100అడుగులు విస్తరణ చేయవలసి ఉందని అయితే విస్తరణ చేయడానికి సంబందించిన అధికారులు పటించుకోకపోవడం దారుణమని ఆందోళన వ్యక్తం చేసారు. అత్యంత రద్దీగ ఉన్న రహదారితో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు చేయడం వలన తరచూ ప్రమా దాలు జరుగుతున్నాయని, ఎప్పుడు ఏప్రమాదం పొంచివుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారని ఆవేవ్యక్తం చేసారు. అంతే ముఖ్యంగా పాఠశాల పిల్లలు స్కూల్‌కి వెళ్ళి తిరిగి వచ్చేవరకు చాలా భయంగా ఉందని, అందువలన సంబందిత అధికారులు చొరవచూపి రోడ్డు విస్తరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దొడ్డిరమణ, గంగవరం స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేస్తున్న గ్రేట్ హిమాలయ కన్సల్టెన్సీ

విశాఖపట్నం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 70వ వార్డు యువజన విభాగం అధ్యక్షులుగా అయి వుండి, 69వవార్డు యువజన అధ్యక్షుడు మామిడి కిరణ్, గొల్లవిల్లి శ్రీనివాసరావుతో కలిసి గ్రేట్ హిమాలయ కన్సల్టెన్సీ అనే పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఉద్దేశపూర్వకంగా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని నగర పార్టీ యువజన విభాగం దృష్టికి వచ్చినది. పై విధంగా మీరు ప్రవర్తించిన తీరు పార్టీ ప్రతిష్టతను, అందులో మరి ముఖ్యంగా యువజన విభాగం ప్రతిష్టను దిగజార్చే విధంగానూ, అలాగే పెందుర్తి నియోజకవర్గంలో రాజకీయ అలజడికి కారణంగా మరియు పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా వుంది. కావున యువజన విభాగం అధ్యక్షునికి మిమ్మల్ని మీ పదవుల నుండి తొలగిస్తూ, సస్పెండ్ చేసినట్లు తెలియజేస్తున్నాం. ఇక నుండి కోలా కిరణ్ అనే వ్యక్తికి గానీ, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి గానీ ఏ విధమైనటువంటి సంబంధం లేదని పత్రికాముఖంగా కొండా రాజీవ్‌గాంధీ తెలియజేశారు.

## సమయం కవి

### ఓటు రాజ్యము

దేవుని సంపద మనుష్యుల్లారా...
దప్పికి కరువు దేశం గాదా?
నడిపిన వారికి దయ వుండాలి?
ఎల్తిగ లేక నడపాలండి.
ఎప్పుడు పోవును పేదరికాలు?
తిప్పలు తోను జనులకు బతుకు
కడిగిన కొలది పేదలు హెచ్చు
తప్పవ యీ బతుకులు ప్రజలకు.
ఓటు రాజ్యము - ధరలకు పెరుగు
ఏమికొందుమా - గుండెకు బెగులు
ఎట్లా... అంటే...?
కాదను కుంటే...?
అట్లా... అయితే..?
పని, పాట్లంతే?
ఐక్య వేదికలు పెడుతున్నా...
చర్చలతోనూ...
కాలయాపనా...
కాలం నడకలు కాలందే...
మాటలు, వరుసలు మాటలవే...
మారేదెప్పుడు మన చోట...
మారేదెప్పుడు పాలన బాట.
జనాలుతో... జగడమాడితే...?
గొప్పకాదురా?
ధరలను బాగ అదుపు చేయరా...
జనాలు మీకు పూజింతురు రా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ట ; తిథి : తదియ ఉ.5.53; శతభిషం ఉ.7.33; మ.వ.2.24ల 4.07. | సోమవారం 30-07-2018

**మేషం:** ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **వృషభం :** ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యోగులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. **మిథునం :** చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. **కర్కాటకం :** ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. **సింహం :** మొండి బాకా యిలు వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. **కన్య :** నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అను కూలిస్తాయి. **తుల :** దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారా లలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. **వృశ్చికం :** విద్యార్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభి వృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. **ధనుస్సు :** వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి. **మకరం :** సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గుర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యో గులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునః ప్రారం భించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **కుంభం :** కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా

## టీడీపీ ప్రభుత్వం అర్హులైన గిరిజనులుకు తీవ్ర అన్యాయం చేస్తుంది

అనంతగిరి : అర్హులైన గిరిజనులు కు తీవ్ర అన్యాయం తెలుగుదేశం ప్రభుత్వం చేస్తుందని అభివృద్ధి పథకాలు వారికి నచ్చిన వారికే అందించడం ధారుణమని వైయస్సార్ సిపి పార్టీ అద్యక్షుడు శెట్టి ఆనంద్ మాజీ ఎమ్పీపి శోభవీరభద్రరాజు అన్నారు. మండలకేంద్రంలో వై యస్ఆర్ సిపి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో నేటికీ వృద్ధులైన గిరిజనులు కు పించన్ అర్హత ఉన్నా ఆధార్ తదితర తప్పులను చూపిస్తూ పించన్ల అవినీతికి పాల్పడు తున్నారని అలాగే ఎన్టీయార్ గృహములు తెలుగుదేశం పార్టీవారికే మాత్రమే ఇస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమనిఅన్నారు అర్హులైన వారందరకిఅభివృద్ధి పథకాలను అందించాలని అనేక మంది గిరిజనులు నష్టపోతున్నారని తెలిపారు ఖర్చు చేస్తున్నది కొంత అయితే చెప్పేది మాత్రం ఆర్భాటంగా ఉందని మండలం లోని అనేక గ్రామాల కు విద్య వైద్యం రహధారులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అప్పటి ముఖ్యమంత్రి హయాంలో మారుమూల గిరిజన గ్రామాలు అభివృద్ధి చేసారని నేటికీ వృద్ధులైన గిరిజనులు కు పించన్లు రావడంలేదని అన్నారు అధికార పార్టీ నాయకులు తీరుమారాలని 2019లో వైయస్సార్ పార్టీ అధికారంలోకి వస్తుందని నిరుపేదలకు అన్ని విధములుగా సహాయం చేస్తుందని వారుఅన్నారు. ఈ కార్యక్రమములో మాజీ జడ్పీటీసీ దూరు గంగన్నదొర కోపరేటివై అద్యక్షుడు మధుసూదన్ టోకురుమాజి సర్పంచ్ నరాజి గోవిందరావు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం

భీమునిపట్నం : భీమిలి డివిజన్ లో సుమారుగా 300 కుటుంబాల వారికి కుళాయి కనెక్షన్ వేయకుండానే బిల్లులు కట్టమని నోటీసులు ఇచ్చారని . వీటిని పరిసిలించాలని , భీమిలి డివిజన్ లో 16, 17, 19, 20, 21 మరియు 22 వార్డులో నివసిస్తున్న కుటుంబాలకు రిజిస్ట్రేషన్ పత్రాలు లేవని తాత ముత్తాల పేరులు మీద ఇంటిపన్నులు కడుతున్నారని ఆ కుటంబాలకు కులాయి కనెక్షన్ లు ఇవ్వాలని, చిన్న బజార్ లో నిర్మించిన మార్కెట్ కు కరెంట్ కనెక్షన్ ఇవ్వనందున రాత్రి పూటా బయట వ్యాపారాలు చేసు కుంటున్నారని వెంటనే కరెంట్ కనెక్షన్ ఇవ్వాలని 27 వార్డ్ సంగివలస స్కూల్ కు ప్రహారిగోడ నిర్మించాలని పలు అంశాలపై భీమిలి జోనల్ కమిషనర్ పి.దుర్గాప్రసాద్ కు గంటా నూకరాజు వినతిపత్రం ఇచ్చారు.





## ఇగ్నో ప్రవేశాలకు గడువు ఆగస్టు 16

విశాఖపట్నం : ఇగ్నో జూలై 2018 సెషన్‌కు డిగ్రీ, మాస్టర్స్ మరియు అన్ని డిప్లమాలకు ఆఖరు తేదిని పొడిగించింది.ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) మాస్టర్స్, బాచిలర్ డిగ్రీ మరియుడిప్లొమా ప్రోగ్రామ్స్ లలో ప్రవేశానికి ఆఖరు తేదీని వచ్చేనెల 16 వరకు పొడిగించారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లా మరియు యానాంలలో నివసించు అభ్యర్దులు ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులు కింద ఇవ్వబడిన లింక్ క్లిక్ చేసి తమ ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోగలరు.

అభ్యర్థులకు ప్రవేశ రుసుము లేదు: డిగ్రీ, డిప్లొమా మరియు పి.జి డిప్లొమా ప్రోగ్రామ్స్ లలో చేరదలచిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు కలదు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉద్దేశించిన దరఖాస్తులు అధ్యయన కేంద్రాలలో/ప్రాంతీయ కేంద్రములో లభించును. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఇగ్నో విశాఖపట్నం కేంద్రానికి పంపించాలి.

**ఇగ్నోలో హిజ్రాలకు ఫీజ్ మినహాయింపు:** హిజ్రాలు ఉన్నత విద్యను అభ్యసించటంలో తోడ్పడే దిశగా ఇగ్నో హిజ్రాలకు అన్ని కోర్సులలో (పి .జి, డిగ్రీ, డిప్లొమో మరియు సర్టిఫికెట్ కోర్సులు) పూర్తి ఫీజ్ మినహాయింపు ఇవ్వటం జరుగుతున్నది. అటువంటి అభ్యర్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో గుర్తింపబడిన వైద్యుడు జారీ చేసిన ధ్రువపత్రాన్ని మరియు ఆధార్ కార్డు తో కలిపి జమ చేయవలెను.

**వివరాల కోసం :** ఉషోదయ జంక్షన్‌లో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని 0891- 2511200/300/400 ఫోన్ నంబర్స్ ద్వారా సంప్రదించవచ్చు. 1) డా.ఎల్. బుల్లయ్య కాలేజీ-విశాఖపట్నం, ఫో: 0891-2746293, 2) ఐడియల్ కాలేజీ-కాకినాడ, ఫో: 0884-2358515, 3) ప్రభుత్వ ఆర్ట్స కళాశాల-

రాజమండ్రి, ఫో: 0883-2433002, 4) SKBR కాలేజీ-అమలాపురం, ఫో: 9849373773, 5) MVR కాలేజీ- గాజువాక, ఫో: 0891-2512891, 6) M.R. P.G. కాలేజీ-విజయనగరం, ఫో: 9440999986, 7) SGCSR కాలేజీ- రాజాం, ఫో: 9491816025 మరియు 8) NR కాలేజీ-భీమవరం, ఫో: 9866624444 అధ్యయన కేంద్రాలనుసంప్రదించవచ్చు. అధిక వివరాల కోసం ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని rcvisakhapatnamignou.ac.in ఈ మెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

## బైపా అరుణ్‌కుమార్ విజయంపై హర్షం వ్యక్తం చేసిన ప్రభాకర్

సబ్బవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీనియర్ న్యాయవాది ప్రముఖ దళిత నాయకుడు బైపా అరుణ్‌కుమార్ ఘన విజయం సాధించడం పట్ల విశాఖ జిల్లా దళిత చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక విజయభాను విలేకరికి ఇచ్చిన ప్రకటనలో బైపా అరుణ్‌కుమార్ బడుగు, బలహీన వర్గాలకు న్యాయవాది సేవలందించారన్నారు.అంతేకాకుండా బీసీ, ఓసీలకు కూడా తన వంతు సహాయ సహకారాలందించారన్నారు.

1976లో నిరుపేదలకు శాశ్వత గృహ వసతి కలిగేటట్లు ప్రభుత్వంతో పోరాడి సాధించారని అన్నారు.

1969లో అంబేద్కర్ సేవా సంఘం స్థాపించి, అంబేద్కర్ రాత్రి పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయన సొంతమన్నారు. బైపా అరుణ్‌కుమార్ నివాసంలో గొల్లవిల్లి ప్రభాకర్ ఆయనను కలిసి పుష్ప గుచ్ఛంను ఇచ్చి అభినందించారు. మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని అన్నారు.

### పాస్‌పోర్టు పడిపోయినది

తాళ్లరేవు మండలంసీతారాం పురానికి చెందిన చిల్లా నూకరాజు S/o. కృష్ణమూర్తికు చెందిన పాస్‌పోర్టు నెంబర్ కె1697994 పడిపోయింది. జూన్ 26వ తేదీన సీతారాం పురం ఇంటివద్ద నుండి తాళ్లరేవు నుండి కోరంగి వెళ్తుండగా ప్రధాన రోడ్డు మార్గంలో పడిపోయింది. ఇది ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

చిల్లా నూకరాజు,
S/o. కృష్ణమూర్తి
డోర్‌నెంబర్ 7-44,
సీతారాంపురం, తాళ్లరేవు,
సెల్‌నెంబర్ : 8074850500.

## అన్న క్యాంటీన్ నిర్మాణానికి ఏర్పాట్లు

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణంలో అన్న క్యాంటీన్‌ఏర్పాటుకి అధికారులు శ్రీకారం చుట్టారు. ఇక్కడ భవనం నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

భవనం చుట్టూ ప్రహారీ నిర్మించడానికి మున్సిపాలిటీ రూ.5లక్షలు కేటాయించింది. ఇక్కడ స్థలాన్ని శుభ్రం చేయించారు. 45 రోజుల్లో భవనం పూర్తి చేస్తామని అధికారులు తెలియజేశారు.






# గ్రామదర్శినిలో 'బాల సంజీవినికి' శ్రీకారం చుడుతున్న ముఖ్యమంత్రి

**- బాలసంజీవినితో లబ్ధిపొందనున్న 20వేల 350మంది గర్భిణీలు, 5,950మంది పిల్లలు - రూ.12.08కోట్ల విలువైన పంచాయితీరాజ్ పనులకు ప్రారంభోత్సవాలు**

**- రూ.58.70కోట్ల విలువైన మూడు ఆర్‌అండ్‌బి రోడ్ల పనులకు శంకుస్థాపనలు**

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం: గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాలోని ఎస్.రాయవరం మండలం గుడివాడ గ్రామంలో జరిగే గ్రామసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాల సంజీవిని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 20వేల 350 మంది గర్భిణీలు, బాలింతలకు, ఏడు మాసాల నుండి 6 సంవత్సరాల లోపు 5వేల 950మంది పిల్లలకు అదనపు పోషకాహారం పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం ప్రత్యేక విమానంలో విశాఖపట్నం విమానాశ్రయానికి ముఖ్యమంత్రి చేరుకుని, అక్కడ నుండి నేరుగా హెలీకాప్టర్‌లో ఎస్.రాయవరం మండలం గురివాడ గ్రామపంచాయితీ పరిధిలో కొత్తపోలవరంలో ఏర్పాటు చేసిన హెలీపాడ్‌కు చేరకుంటారు. కొత్త పోలవరం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.2.50 లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. అదే గ్రామంలో రూ.10లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తారని గుడివాడ గ్రామం పంచాయితీలో ఎన్‌టిఆర్ రూరల్ మరియు ఎన్‌టిఆర్ గ్రామీణ పథకం కింద రూ.2.40 కోట్ల అంచనా విలువలో నిర్మించిన 144 గృహాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.

అనంతరం గ్రామసభలో ముఖ్యమంత్రి పాల్గొని గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించి బాల సంజీవిని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం గుడివాడ గ్రామంలో రూ.70.78 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తా రు. రూ.1.52కోట్ల విలువైన 81 ఆస్తుల పంపిణీ చేస్తారన్నారు. సాయంత్రం విజయవాడ విమానాశ్రయానికి బయలుదేరి వెళతారని కలెక్టర్ తెలిపారు.

# విపక్షాలకు ఎమ్మెల్యే పీలా సవాల్

**తుమ్మపాల ఫ్యాక్టరీకి 22 కోట్లు మంజూరంటూ ప్రకటన**



అనకాపల్లి : తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ.... అనకాపల్లి అభివృద్ధి వంటి ఏ అంశంపైనైనా బహిరంగ చర్చకు సిద్ధమని అనాకపల్లి శాసన సభ్యులు పీలా గోవందసత్యనారాయణ అన్నారు. పట్టణంలోని కళ్యాణి నర్సింగ‌హొమ్ మేడపైన జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అన్ని సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. నల్లబెల్లంపై ఉన్న, నిషేదాన్ని ఎత్తివేయ డం కూడా జరిగిందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ తెరిపించి ఆదునీకరణ చేయ డం జరుగుతుందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 22కోట్ల రూపాయలను మంజూరు చేసారని ప్రకటించారు. కాని పట్టణంలో విపక్ష పార్టీలు ఇతర ప్రజా సంఘాలు పేరు చెప్పి ప్రజలను తుమ్మపాల కార్మికులను, రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. 30 ఏళ్ల పాటు ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేసిన వారు తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ఎందుకు ఆదునీకరించలేకపోయారని ప్రశ్నించారు. రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి కార్మికులను, రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారన ధ్వజమెత్తారు. రానున్న క్రషింగ్‌కు ఫ్యాక్టరీని సిద్ధం చేస్తామన్నారు. అనంతరం దశలవారీగా ఆదునీ కరణకు చర్యలు తీసుకోవాడం జరుగుతుందన్నారు. కార్మికుల బకాయిలు చెల్లిస్తామన్నారు. ఫ్యాక్టరీని ప్రారంభించిన తర్వాత చెరుకుతోలని రైతులకు వారంరోజులలోనే పేమెంట్లు అందజేయడం జరుగుతుందన్నారు. దీనిపై ముఖ్యమంత్రి త్వరలోనే జివో విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. వివిరమణ ఆశయాలకు అనుగుణంగా ఫ్యాక్టరీని నడపడం జరుగుతుందన్నారు.

ఇందులో ఎటువంటి అపోహపడవలసి పని లేదన్నారు. విపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే తనతో చర్చకు సిద్ధం కావా లని ప్రకటించారు. అవాస్తవాలు లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవలాన్నారు. ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వలేని ఎన్నో పనులను చేయడం జరిగిందన్నారు. ముందు ముందు మరిన్ని నిధులు అనకాపల్లికి వస్తాయని చెప్పారు. ముందుగా తెలుగు దేశంపార్టీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, కొణతాల వెంకట రావు, కాండ్రేగుల సత్యవతి, కాండ్రేగుల విష్ణుమూర్తి, కార్మిక నాయకుడు గొర్లి శ్రీను, కశింకోట ఎంపిపి లక్ష్మి, దంతులూరి రాజాబాబు, తదితరులు మాట్లాడారు.

# ఆక్రమణలో అంగన్వాడీ కేంద్రాలు

## పట్టించుకోని ఐసిడిఎస్ అధికారులు



గునుపూడి కేంద్రానికి ఆనుకొని ఇల్లు నిర్మించేసిన దృశ్యం



కూరుకుపోయిన బోరు ప్రమాదంగా ఉన్న దారి

నాతవరం : స్థలాలు లేక అంగన్వాడీ కేంద్రాలు నిర్మించలేని ప్రస్తుత తరుణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో కనీసం మరుగుదొడ్డికి కూడా స్థలం లేకుండా ఆక్రమించేసినా అధికారులు పట్టించుకోలేదని విమర్శలు ఎక్కువయ్యాయి. ముందుగా ఈ విషయాన్ని అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు,సిడిపిఒకి రాత పూర్వకంగా తెలియజేయాలి. స్థానికంగా వీరు సక్రమంగా విధులు నిర్వర్తించకపోవడం వలన ఫిర్యాదులు చేయరు. దీంతో అధికారులు వచ్చిన హడావిడిగా వెళ్లిపోతారు. అంతిమంగా పిల్లలో రోడ్లపైనే మల, మూత్ర విసర్జనను వెళ్లడం, ఆయాలు అదే చేతులలో శుభ్రం చేయడం, వంటలు చేయడం జరుగుతుంది. అనవసర విషయాలపై ఫిర్యాదులు చేసేందుకు సై అనే అంగన్వాడీలు వారి కేంద్రం అభివృద్ధి సమస్యలపై దృష్టిసారించరు. వీరికి వత్తాసు పలకడానికి లీడర్లు ముందుకు రారు. వారి పబ్బం గడుపుకోవడానికి సూపర్‌వైజర్, సిడిపిఒలతో కుమ్మక్కై మిగతా కార్యకర్తలు సమస్యలను గాలికొదిలేస్తారు. 16 సంవత్సరాలుగా అంగన్వాడీలు ఇదే అవస్థలు ఎదుర్కొంటున్న, ఐసిడిఎస్ అధికారులూ మహిళలే అయినా కనీసం మానవత్వం లేని వారి వలే వ్యవహరిస్తారని అంగన్వాడీ కార్యకర్తలు ఏడుస్తున్నారు. రిపోర్టుల పేరుతో కేంద్రాల్లో ఉండనివ్వడం లేదని వాపోతున్నారు. సిడిపిఒలను గుడులకొని సరఫరా చేయాలని, పిడి చిన్మయిదేవి చెప్పినా కార్యకర్తలను కొని పెట్మంటున్నారని, బాలామృతం ప్యాకెట్లను కూడా అంగన్వాడీలే మోసుకెళ్తన్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటవురట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు నాతవరం మండలంలోని గునుపూడి, గొలుగొండపేట కేంద్రాల్లోని మొత్తం స్థలాలను స్థానికులు ఆక్రమించి ఏళ్లు గడుస్తున్నా ఐసిడిఎస్ అధికారులు పట్టించుకోలేదంటే ఇన్ని సంవత్సరాల నుండి ఒక్కసారైనా కేంద్రం వద్దకు వెళ్లారా లేదా అన్న అనుమానం రాక మానదు. కనీసం ఆక్రమణదారులకు నోటీసైనా ఇచ్చారా అంటే నోరుమెదపరు. దేనికైనా ఒక్కటే సమాధానం ఐసిడిఎస్ సిబ్బంది కొరతని మీకు తెలీదా అంటారు. ఈ విషయం కనీసం తహశీల్దార్, ఆర్డీవో, ఐసిడిఎస్ పిడి ఎవరి దృష్టికి రాకుండా జాగ్రత్తలు వహిస్తారు. అంగన్వాడీ క్షేత్ర స్థాయిలో అవమానాలకు అనుమానాలకు గురికాకుండా ఉండా లంటే ఐసిడిఎస్ అధికారులు పనితీరులో మార్పు రావాలని సమస్యలు పరిష్కరించాలని ఆశిద్దాం.



స్థలం లేకుండా కేంద్రాన్ని ఆక్రమించి గొర్రెల దొడ్డి ఏర్పాటు



ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్డి

# పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలి

నాతవరం : పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని గిరిజన సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గిరిజనులు ఆందోళన చేశారు. ముందుగా ర్యాలీగా నాతవరం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొగా అక్కడ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా లో సరుగుడు గ్రామ సర్పంచ్ సాగిన లక్ష్మణమూర్తి మాట్లాడుతూ నాతవరం మండలం సరుగుడు గిరిజన ప్రాంతం భారత రాజ్యాంగం ప్రకారం 5వ షెడ్యూల్. ఇక్కడ గిరిజనులకు స్వయం పాలన గ్రామసభల చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. ఇక్కడ గిరిజనులు తాతతండ్రుల నుండి అడవులపై ఆధారపడి పోడు వ్యవసాయం చేసుకొని జీవినం సాగిస్తున్నాంని, గిరిజనుల మనోభావాలు, ప్రజాపోరాట ఫలితంగా 2006 అటవీ హక్కుల చట్టం అమలు చేయడం జరిగిందన్నారు. అప్పటి ప్రభుత్వం 2007-2008 సంవత్సరంలో పోడు భూముల సాగును సర్వే నిర్వహించి కొందరికి మాత్రమే హక్కుపత్రం మంజూరు చేశారని తెలిపారు. మిగిలిన గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు. నేటికి హక్కు పత్రాలు మంజూరు కాలేదు. అంతేకాకుండా ఫారెస్ట్ అధికారులు గిరిజనులపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆదివాసీ దినోత్సవానికి కల్లా మా సరుగుడు ఏరియా గిరిజనులందరి ఎఫ్‌ఆర్‌ఎ 2006 చట్టం కింద హక్కు పత్రాలు మంజూరు చేయాలని గిరిజనులు డిమాండ్ చేశారు. సరుగుడు ఏరియాలో గిరిజనులపై ఫారెస్ట్ అక్రమ కేసుల అరికట్టాలని, సరుగుడు గిరిజన ప్రాంతంలో ఎఫ్‌ఆర్‌ఎ 2006 చట్టం ప్రకారం హక్కు పత్రాలు మంజూరు చేయాలన్నారు. సరుగుడు గిరిజన ప్రాంతాల్లో సాగుదారులకు అటవీ హక్కుల చట్టం 2006పై అవగాహన కల్పించి



ర్యాలీ చేస్తున్న గిరిజనులు

గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరుగుడు మాజీ సర్పంచ్ పట్టం రాజుబాబు, గిరిమిత్ర సంఘం నాయకులు బండి గంగరాజు, పీసా సెక్రటరీ జె.నూకరత్నం, పీసా కార్యదర్శి బత్తుల కృష్ణ, షేక్ రజాక్, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

తాళ్లరేవు: మండలంలోని ఎక్సైజ్ పరిధిలో ఏ గ్రామంలోనైనా బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాళ్లరేవు ఎక్సైజ్ సిఐ నాగవల్లి హెచ్చరించారు. గత ఏడాది నుంచి ఇప్పటి వరకు స్టేషన్ పరిధిలో 75 కేసులు నమోదుచేసి 76 మంది వ్యక్తులను అరెస్టుచేసి 2 వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తం 230 లీటర్ల మధంంయం 8 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తం 67 బెల్టు షాపుల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదుచేసినట్లు తెలిపారు.

నాల్గు బెల్టషాపు లను లింక్‌చేసి రూ. 4 లక్షల రూయాలు అప రాధ రుసుం వసూలు చేశామన్నారు. బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాలలో ఎవరైనా బెల్టు షాపులు నిర్వహిస్తే తమ స్టేషన్‌లోగాని లేకుంటే 08842303588, 9440902405, 9440921590 నెంబర్లులో ఫిర్యాదుచేస్తే విచారణ జరిపి అట్టివారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# ఘనంగా వనం-మనం కార్యక్రమం



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం దేవస్థానం ఆర్చి ఎదురుగా వనం-మనం కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు సిఐ అద్దంకి శ్రీనివాస్ మరియు స్థానిక ఎస్సై పార్ధసారధి ఆద్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిఐ అద్దంకి. శ్రీనివాస్, ఎస్సై పార్ధసారధి మాట్లాడుతూ వృక్షో రక్షిత రక్షితః అంటే మొక్కను నాటితే అది పెద్దదై మనల్ని కాపాడుతుందని, అది పచ్చదన మివ్వడమే కాకుండా స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తుందని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడడంలో చెట్లు ఎంతో కీలకం అని, భూగర్భ జలాన్ని పెంపొందించాలన్నా చెట్ల పెంపకం తప్పనిసరి అని, అందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటే కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యేలా చర్యలు చేపట్టాలని, ఇందుకోసం ప్రజల్లో చైతన్యం కలిగించేలా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యదేవ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డొంకాడ.గిరి మరియు అధ్యాపక బృందం,వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# యస్ బి ఐ బ్యాంకు పరదిలో ట్రైకారు రుణాల పంపిణీ



అనంతగిరి: సోమవారం కాశీపట్నం యస్ బి ఐ బ్యాంకు పరదిలోమూడు ట్రైకారు ఋణములు ద్వారా అనంతగిరి పశువైద్యాధికారి అనిల్ పర్యవేక్షణలో ముగ్గురుకు 1, కొత్తూరు పంచాయతీ శెట్టి శివాజీ శివలిగపురంగ్రామం 2, గుమ్మకోట పంచాయతీ భీమవరం గ్రామం .దూరులక్ష్మి 3,గుమ్మకోట పంచాయతీ .భీమ వరం గ్రామం బిడ్డభవాని ముగ్గురుకు మేకలు యూనిట్లు కాశీపట్నం బ్యాంకు ఫీల్డ్ అది కారి సురేష్ పంపిణీ చేసారు.

ఒకయూనిట్ ధర లక్షరుపాయలు ప్రభుత్వం అరవై వేల రుపా యలు సబ్సిడీ ఇస్తుందని మిగతా నలభైవేల రుపాయలు బ్యాంకు ఋణము ఇస్తుందని కనుక ఋణము పొందిన గిరిజనులు సక్రమ ముగా ఋణము చెల్లించాలని అన్నారు.

ఈ కార్యక్రమములో అనంతగిరి ఎమ్పీపి గుజ్జెలపైడితల్లి గుమ్మకోట ఎమ్పీటీసీ కొర్రకొం డమ్మ పెరుమాళ్ల అప్పలస్వామి ఇన్సూరెన్సు అధికారి వెకటేశ్వర్రావు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరం

యానాం : మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నర్వహించారు. యానాం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కె జంక్షన్‌లోని శ్రీలక్ష్మీ పోలి క్లీనిక్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి 220 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ వైద్య శిబిరంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్ పర్సన్ సలాది గుప్త అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో క్లబ్ అధ్యక్షుడు ముమ్మిడి వీరనాగప్రసాద్, కార్యదర్శి రమణశర్మ, కోశాధికారి వంకాలయ నరేంద్ర, తాళ్ల నాగరాజు, మట్టా దుర్గారావు, కంచెర్ల లక్ష్మీనారాయణ, కెఆర్ఎల్ వీర్రాజు, పి. శ్రీనివాసరావు, రీజనల్ చైర్ పర్సన్ పి. ఉమామహేశ్వరరావు, డాక్టర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ ఆవరణలో స్వచ్ఛభారత్

యానాం: యానాం పోలీస్ స్టేషన్ ఆవరణలో యానాం ఎస్పి నితిన్‌గోహల్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజా శాంతిబద్రతలకు కృషిచేసే పోలీస్ స్టేషన్ ప్రాంగణం అంతా పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో ప్రతివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పోలీసుస్టేషన్ ప్రాంగణంతోపాటు పోలీస్ క్వార్టర్స్ పరిసర ప్రాంతాలను పోలీసులు హెూంగార్డులు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాలను పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సిఐ గిడ్ల సత్యనారాయణ, ఎస్ఐలు కట్టా సుబ్బరాజు, శివకుమార్, బడుగు కనకారావు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## పోడు బంజరు భూములకు వెంటనే పట్టాలివ్వాలి

కొయ్యూరు : పోడు చేసుకుంటున్న గిరిజనులను కుటుంబానికి 10 ఎకరాల భూమి కల్పించాలని గిరిజన సంఘం నేతలు ఎస్.సూరిబాబు, సిఐటియు నేత వై.అప్పలనాయుడు కోరారు. సోమవారం వారి ఆధ్వర్యంలో పోడు చేసుకుంటున్న బంజరు భూములను సమస్యలను పరిష్కారం చేయాలని తహశీల్దార్ రమాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో 33 పంచాయతీలో కొన్ని ఏళ్లుగా గిరిజనులు భూమిని సాగు చేసుకుంటూ అనేక సార్లు అధికారులకు కలిసి సర్వే చేసి పట్టాలివ్వాలని ప్రాదేయపడినా నేటికి సర్వేలు గానీ పట్టాలు గానీ సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఇవ్వలేదన్నారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్నామని ఫారెస్ట్ అధికారులు, గిరిజనులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.

## వికలాంగు పింఛన్ ఇప్పించాలి

కొయ్యూరు: ప్రభుత్వం తనను ఆదుకొని వికలాంగ పింఛన్ ఇప్పించాలని మండలంలోని రేవళ్ల గ్రామానికి చెందిన గుమ్మాలక్ష్మి సోమవారం మండల పరిషత్ అధికారిని వేడుకొంది. ముందుగా రాజేంద్రపాలెం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఏ ఉపాధి లేక హైదరాబాద్‌లో కూలీ పనికి వెళ్లిపోయానని పండుగకు తిరిగి స్వస్థలం రేవళ్లుకు వచ్చే క్రమంలో హైదరాబాద్ రైలు ఎక్కుతుండగా ప్రమాదానికి గురై ఒక కాలు ముడుకు నుండి కిందకు తీసివేశారని నాకు ఇప్పుడు ఏ ఆసరా లేక నాకు జీవించడం కష్టమౌతుందని ఆమె తెలిపింది. నాకు అధికార్లు పింఛను ఇప్పించేలా చూడాలని ఆమె కోరుతుంది.

## జిల్లా పెరిక సంఘం నూతన కార్యవర్గానికి సన్మానం

విశాఖపట్నం : నగర పెరిక ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని వైశాఖి జల ఉద్యానవనంలో నూతన కమిటీ సభ్యులు అయిన అధ్యక్షుడు ఆకిరెడ్డి జగదీష్, ఉపాధ్యక్షుడు నట్టి రామ్మోమనరావు, కార్యదర్శి పెండాల శ్రీనివాసురావు, కోశాధికారి ఆర్. కృష్ణారావులను యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, ఉత్తర నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధుల రమేష్, కన్నారావు, బద్రి, విశ్వనాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యానందం జయంతి



యానాం: ఫ్రీడం ఫైటర్ మద్దిం శెట్టి సత్యానంద జయంతిని యానాంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం రాజీవ్ గాంధీ బీచ్‌లో గల శిలా విగ్రహానికి పరిపాలనాధికారి దువులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మద్దింశెట్టి జియన్న, పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో సుధాభూషణం, సమాచారం శాఖ అధికారి కాళ సత్యనారాయణ, సుబ్బారావు, కె. నారద, మద్దింశెటి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో ముగిసిన జగన్ పాదయాత్ర

పెద్దాపురం: జూలై 23న పెద్దాపురం నియోజక వర్గంలో ప్రవేశించిన జగన్ ప్రజాసంకల్ప పాద యాత్ర జూలై 30న పెద్దాపురం నియోజకవర్గం దివిలి గ్రామం నుండి పిఠాపురం నియోజకవర్గం ఇరవ గ్రామంలోకి ప్రవేశించడంతో జగన్ పాదయాత్ర పెద్దాపురంలో ముగిసినట్లు అయినది. జగ్గంపేట నుంచి కొనసాగిన పాదయాత్ర రాజు పాలెం గ్రామం నుండి దివిలి గ్రామానికి చేరింది. కాకినాడ ఎంపి తోట నరశింహం స్వగ్రామమైన రాజుపాలెం నుండి జగన్‌తో పాటు అశేషజనం కలిసి దివిలివరకు రావడం అందర్నీ ఆకర్షించినది. దివిలో ఆయన మధ్యాహ్నం భోజనం తరువాత ఇరవ గ్రామంలోకి ప్రవేశించారు. జగన్ పాదయాత్రలో ఎక్కడ మజిలీచేసిన ఆయన పరివారం నిర్మించిన టెంట్‌లోనే నివశించడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అందులోనే విశ్రాంతి తీసుకొని తన పాదయాత్ర కొనసాగిస్తు, అందర్నీ పలకరిస్తూ, పిల్లల్ని ఆశీర్వదిస్తూ, విన్నపాలు స్వీకరిస్తూ జగన్ పాదయాత్ర ముందుకు సాగుతున్నది. అత్యం పగడ్బందీగా ఆయన పరివారం రక్షణ కల్పిస్తూ, జగన్‌ని కలిసేవారిని ఆహ్వానిస్తున్నారు.

# 465 జీవో తక్షణము అమలు చేయాలి



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో స్థానిక రాఘవేంద్ర రెసిడెన్సీలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులకు గుండె, ఊపిరితిత్తులు వ్యాధులపై డా.కృష్ణ శ్రీనివాస్, డా.శ్రీ దుర్గచే అమూల్యమైన వైద్య,ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించబడింది. తదుపరి జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కరెళ్ళ. గణపతి రావు మాట్లాడుతూ ప్రభుత్వం 465 జీవో ప్రకారం తక్షణమే అనుభవ వైద్యులకు శిక్షణ ప్రారంభించాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదిలం.బెన్నబాబు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, అనుభవము లేని వైద్యము చేయరాదని సభ్యులకు సూచించారు.

ఈ కార్యక్రమానికి సంఘ గౌ.అధ్యక్షుడు అందె. చిట్టెకొండ, సత్యానందం, రాష్ట్ర కోశాధికారి యండపల్లి. నాగేశ్వరరావు, రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మెన్ మల్లాడి.ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు ఇందన. సత్తి వీర్రాజు,నీలాతి.ప్రసాద్, గొల్లు.వామనమూర్తి, లాలం. వెంకటరమణ, లంక.గంగాధర్, రాయి. శ్రీనివాస్, వజ్రపు. వినోకుమార్,ె ండ్డి.రాజుబాబు, రాష్ట్ర మహిళా కన్వీనర్ రాజామణి, కుమార్ స్వామి, మోహన్ రావు, మున్నా, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# మీకోసంకు భారీగా అర్జీలు



కాకినాడ : కాకినాడ కలెక్టరేట్ కార్యాలయంలోప్రతీ సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమానికి భారీగా అర్జీలు అందాయి.కలెక్టర్ కార్తికేయ మిశ్రా, డిఆర్‌వోసుబ్బలక్ష్మి,అర్జీదారుల నుండి వినతి పత్రాలు స్వీకరించారు.కొన్ని అర్జీలకు అక్కడికక్కడే పరిష్కారం చూపగా కొన్నింటిని ఆయాశాఖాధికారులకు బదలాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్తికేయమిశ్రా మాట్లాడుతూ మీకోసం అర్జీల పరిష్కారంలో అధికారులు తక్షణం స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాతనగరానికి.. క్రొంగొత్త శోభ

## రూ. 9.80 కోట్లతో.. క్లోజ్‌డ్ కాంపాక్ట్‌గా ఆధునీకరణ

### -ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : పాతనగరానికి క్రొంగొత్త శోభను తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రకటించారు. కొత్తరోడ్డులో ఉన్న చెత్త తరలింపు కేంద్రంను పూర్తిగా ఆధునీకరిస్తున్నట్లు వెల్లడించారు. రూ. 9.80 కోట్లతో క్లోజెడ్ కాంపాక్ట్ కేంద్రంగా పూర్తిగా ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటూ హరితహారంలా.. ఉద్యానవనంలా దీనిని తీర్చిదిద్దుతున్నట్లు ప్రకటించారు. 600 టన్నుల సామర్థ్యంతో ఈ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి శంకుస్థాపన పనులు పూర్తిచేశారు. ఎట్టకేలకు సిఎం కృషితో ఈ ప్రాంత ప్రజలకు మంచిరోజులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చారామిరెడ్డి, పిల్లి వరలక్ష్మీ, రమణ, కొల్లి సింహాచలం, బుచ్చాశ్రీను, నాయనరాజారెడ్డి, గుంపిన అప్పలరాజు, యర్ర అప్పారావు, నిమ్మకాయల సూర్యానారాయణ, రహీంతుల్లా, మైలపల్లి శ్రీను తిత్తి సాయిబలరాం, ఎఫ్. రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిగ్‌బజార్‌లో ‘కిచెన్ సూపర్ స్టార్’

## - అభిరుచి ఫేం చెఫ్ రాజు న్యాయ నిర్ణేతగా - “కిచెన్ సూపర్‌స్టార్” గ్రాండ్ ఫైనల్‌ను నిర్వహించిన బిగ్ బజార్



విశాఖపట్నం : వైజాగ్ 29 జూలై 2018 : ఫ్యూచర్ గ్రూప్‌కు చెందిన ప్రముఖమైన మరియు ప్రజలలో బాగా సుపరిచతమైన హైపర్‌మార్కెట్ చెయిన్ బిగ్ బజార్, ప్రతిభావంతుడైన చెఫ్‌గా మరియు అభిరుచి చెఫ్‌గా ప్రసిద్ధిచెందిన రాజుగారు ఆధ్వర్యంలో ఆహార ప్రియులు తమ పాక నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఒక పోటీ రూపంలో వారికి అవకాశాన్ని కలిగించింది. వైజాగ్ ద్వారాకానగర్‌లోని సువిశాలంగా మరియు షాపింగ్ గమ్యస్థానంగా ఉన్నటువంటి బిగ్ బజార్ స్టోర్‌లో ఈ పోటీని నిర్వహించడం జరిగింది.

రుచికరమైన బిర్యానీ మరియు బేసన్ లడ్డూ వంటకాలను తయారు చేయవలసిందిగా పోటీలో పాల్గొన్న వారిని కోరడం జరిగింది. ఈ పోటీకి సంబంధించి మొత్తం 20 మంది పోటీదారులు ఈ షోను గెలిచేందుకు పోటీపడ్డారు. మిగతా పోటీదారులందరికీ గట్టి పోటీని ఇస్తూ వాణి, వైజాగ్ ను విజేతగా ఛెఫ్ రాజుగారు ప్రకటించారు.

స్టోర్ మేనేజర్, భాను ప్రకాశ్ ఈ పోటీ గురించి మాట్లాడుతూ, “బిగ్ బజార్‌లో మేము పరస్పరం పాల్గొనే కార్యకలాపాలలో వినియోగదారులతో కలిసి పాల్గొనడానికి మరియు వారికి ఒక ఆరోగ్యకరమైన షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాం. పోటీకి వచ్చిన స్పందనకు మరియు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నవారి ఉత్సాహం చూసిన మాకు చాలా ఆనందంగా ఉంది, 2018లో ఇటువంటివే మరికొన్ని కార్యక్రమాలను అందించాలనుకుంటున్నాము.” అని అన్నారు.

మొదటి విజేతగా నిలిచిన వాణి కిచెన్ సూపర్‌స్టార్‌కు రూ.25,000/- విలువ చేసే గిఫ్ట్ ఓచర్‌ను అందించడం జరిగింది మరియు మిగిలిన పోటీదారులకు గిఫ్ట్ హ్యాంపర్లను అందజేయడం జరిగింది.

బిగ్ బజార్ గురించి :

దేశవ్యాప్తంగా ఉన్న 100 నగరాలలో తన ఉనికితో బిగ్ బజార్ ఫ్యూచర్ గ్రూప్‌కు చెందిన ప్రధాన హైపరమార్కెట్ రిటైల్ చైన్. “మేకింగ్ ఇండియా బ్యూటిఫుల్” అనే నినాదంతో, బిగ్ బజార్ అన్ని ఉత్పత్తులను మంచి నాణ్యత మరియు తక్కువ ధరలతో అందిస్తున్నది. బిగ్ బజార్, ‘తక్కువ ధరలకు’ ప్రోత్సాహకరంగా, మెజారిటీ భారతీయులు కోరుకునే 1.6 లక్షల భారీ మార్కెట్ ఉత్పత్తి శ్రేణులను అందిస్తున్నది. విలువ ఆధారిత సేవలను అందిస్తున్నది. ప్రచార ఆఫర్లలో భాగంగా ప్రత్యేక డిస్కొంట్లను, క్రమం తప్పకుండా అందిస్తున్న ఈ పద్ధతి చాలా ప్రత్యేకంగా మరియు విభిన్నంగా ఉంటుంది. వినియోగదారుడికి ధర, సౌలభ్యం, సౌకర్యం, నాణ్యత మరియు స్టోర్ సేవల స్థాయిలో ఒక ప్రత్యేక ప్రామాణిక స్థాయి అనుభవాన్ని అందిస్తున్నది.



గురువును మించిన శిష్యుడు

# కళామతల్లి ముద్దు బిడ్డ రమేష్



అనకాపల్లిః హస్త కళలు ఎన్నో ఉన్నాయి. కానీ వాటిలో శిల్ప కళా నైపుణ్యం ఎంతో గొప్ప విషయం. ఒక్కో కళాకారుడు బొమ్మలు తయారు చేసే విధానం, పద్ధతి మతి పోగొడతాయి. జీవ కళతో కూడిన కళాఖండాలు తయారు చేసి ఔరా! అనిపిస్తారు. అలాంటి కళాకారులలో ఒకరు అనకాపల్లి గవరపాలెం ప్రాంతానికి చెందిన పీలా రమేష్. ఇతని వృత్తి, నైపుణ్యం ఒక అద్భుతం. ఇతను తయారు చేసిన ప్రతీ విగ్రహం ఒక అద్భుతమే. కరీంనగర్‌లో పోలీస్ క్వార్టర్స్‌లో 50 అడుగుల హనుమాన్ విగ్రహం, ఆరిపాక, సబ్బవరంలో శివపార్వతుల విగ్రహాలు, నర్సీపట్నం, పెందుర్తి, విజయనగరంలలో 40 అడుగుల శివుడి విగ్రహాలు, గాజువాక, లంకా గ్రౌండ్ ఎం.వీపి కోలనీలలో ప్రతీ ఏటా నెలకొల్పే భారీ వినాయక విగ్రహాలను ఈయనే రూపొందిస్తున్నారు.

భీమవరంలో 100 అడుగుల గాడ్జిల్లా బొమ్మ, విజయవాడ బస్టాండ్ దగ్గర అవతార్ బొమ్మసెట్టింగ్, గత పదేళ్లుగా అనకాపల్లిలో వినాయకుని విగ్రహాల పోటీల్లో రింగ్‌రోడ్‌లో గల విగ్రహానికి మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చింది. పార్కు సెంటర్ వద్ద ఉన్న గౌరి పరమేశ్వర విగ్రహం కూడా రమేష్ ప్రతిభకు నిదర్శనం అని చెప్పక తప్పదు. అయితే ఏ రోజూ ఆయన అతని ప్రతిభను తనకు తానుగా ఎవరికీ చెప్పలేదు. కానీ ప్రతిభ అనేది దాగదు కదా. అందుకే అతని ప్రతిభకు పట్టం కడుతూ పట్టణంలో గల పలు సేవా సంస్థలు ఆయనను ఘనంగా సన్మానించాయి. ఇతని గురువు పండూరి సత్యనారాయణ ఆ సభకు హాజరై మాట్లాడుతూ తనను మించిన వాడు అని పొగిడారు. దీంతో అర్థం చేసుకోవచ్చు రమేష్ ప్రతిభ ఏమిటో అనేది. ఒకప్పుడు పాత బెల్లం మార్కెట్ వద్ద మొదటి విగ్రహాన్ని తయారు చేసిన, రమేష్ వృత్తిపరంగా అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర వ్యాప్తంగా, ఖ్యాతిని గడించారు. ఈ రోజు ఆయన వద్ద మరో పది మంది కళాకారులు తయారవుతున్నారు. దీన్నిబట్టి చూస్తే రమేష్‌లో కళను పదిమందికి పంచి, శిష్యులను సమాజంలో ఉన్నతంగా ఉంచాలనే ఆశయం కనిపిస్తోంది. అందుకే అనకాపల్లి కళాభిమాన సంఘం అతనికి జేజేలు పలుకుతూ సన్మానం చేసింది.

# పౌరుల నమోదు ప్రక్రియను తప్పుపట్ట రాదు



న్యూఢిల్లీ: అసోం జాతీయ పౌరుల నమోదు (ఎన్ఆర్‌సీ) ప్రక్రియను కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ తప్పుపట్టడంపై కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. ఇలాంటి సున్నితమైన అంశాలను రాజకీయం చేయవద్దని హితవు పలికారు. అసోం ఎన్ఆర్‌సీ తుది ముసాయిదా లిస్ట్‌ను సోమవారం విడుదల చేశారు. మొత్తం 3.29 కోట్ల మంది దరఖాస్తు చేసుకోగా, 2.89 కోట్ల మందికి జాబితాలో చోటు లభించింది. 40 లక్షల మంది పేర్లు జాబితాలో లేవు. 1951 నుంచి ఈ జాబితాను అప్‌డేట్ చేయడం ఇదే మొదటిసారి. సమీపంలోని బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ జాబితా సవరణ చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై రాజ్‌నాథ్ సింగ్ సోమవారం లోక్‌సభలో వివరణ ఇస్తూ, ఇందులో కేంద్రం పాత్ర ఏమిటో ప్రతిపక్షాలు చెప్పాలని నిలదీశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలోనే ఇదంతా జరుగుతోందని అన్నారు. ఇలాంటి సున్నితమైన అంశాలను రాజకీయం చేయడం తగదని పేర్కొన్నారు. తుది ముసాయిదా జాబితాలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ సోమవారం ఉదయం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్, టీఎంసీ విరుచుకుపడ్డాయి. జాబితా నుంచి 40 లక్షల మందికి పైగా ప్రజలను తొలగించడం ఆశ్చర్యం కలిగిస్తోందని అసోం కాంగ్రెస్ ఎంపీ రిపున్ బోరా ఆరోపించారు. బీజేపీ రాజకీయ ఉద్దేశాలే దీని వెనుక కారణమని అన్నారు. ఆ మొత్తం వ్యవహారంపై ప్రధాని వివరణ ఇవ్వాలని టీసీఎం నేత సుఖేందు శేఖర్ రాయ్ డిమాండ్ చేశారు. ముసాయిదా జాబితాపై విపక్ష నేతల ఆందోళనతో సభలో గందరగోళం నెలకొనడంతో సభ కొద్ది సేపు వాయిదా పడింది.

**440 లక్షల మంది పౌరులే కాదు..**

అస్సోం రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది చట్టవిరుద్ధంగా ఉంటున్నారు. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ తుది ముసాయిదాను సోమవారం రిలీజ్ చేశారు. ఆ రిజిస్టర్‌లో రాష్ట్రానికి చెందిన మొత్తం 40 లక్షల మంది పేర్లను తొలిగించారు. లిస్టులో ఉన్న 3.29 కోట్ల జనాభా నుంచి ఆ 40 లక్షల మందిని తొలిగించినట్లు తెలుస్తోంది. జాబితా నుంచి తొలిగించిన వారిని విదేశీయులుగా పరిగణించరు అని, వాళ్లపై ఎటువంటి చర్యలు కూడా తీసుకోమని అధికారులు స్పష్టం చేశారు. పేరు లేని వారు ఎన్ఆరసీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ అంశంపై కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ స్పందించారు. కొందరు అనవసరంగా ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నారని అన్నారు. ఇది అసంబద్ధ రిపోర్ట్ అని ఆయన తెలిపారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకుండా చూడాలన్నారు. ఇది కేవలం ముసాయిదా మాత్రమే అని, తుది జాబితా కాదు అని మంత్రి తెలిపారు. ముసాయిదా లిస్టులో పేరులేని వారు ఫారినర్స్ ట్రిబ్యునల్‌ను సంప్రదించవచ్చు అని రాజ్‌నాథ్ తెలిపారు. ఎవరిపైనా ఎటువంటి చర్యలు తీసుకోమన్నారు. ఎన్ఆర్‌సీ జాబితాపై అస్సోం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. సిటిజన్స్ లిస్టు నుంచి 40 లక్షల మందిని తొలగించడం ఆశ్చర్యకరంగా ఉందని కాంగ్రెస్ చీఫ్ బిపునా బోరా విమర్శించారు.


**LOANS / లోన్స్**
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750



చదవండి..
చదివించండి..
విజయభాను


# అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవు

థియేటర్లలో ఒకటి నుంచి ఎమ్మార్పీ .. తూనికలు, కొలతలశాఖ కంట్రోలర్ అకున్ సబర్వాల్



హైదరాబాద్: రాష్ట్రంలోని సినిమా థియేటర్లలో అధిక ధరలకు కళ్లెం పడనున్నది. శీతలపానీయాలు, తినుబండారాలు ఇకపై ఎమ్మార్పీ ధరలకే లభ్యం కానున్నాయి. నిబంధనలను అతిక్రమిస్తే యాజమాన్యాలు భారీ మూల్యం చెల్లించుకోనున్నాయి. ఆగస్టు ఒకటి నుంచి సినిమా హాళ్లు, మల్టిప్లెక్సుల్లో మంచి నీళ్లబాటిళ్లు, కూల్‌డ్రింక్స్, ఇతర తినుబండారాల విక్రయాలు ఎమ్మార్పీ ప్రకారమే జరగాలని, ఒక్కపైసా ఎక్కువ వసూలుచేసినా కఠిన చర్యలు తప్పవని తూనికలు, కొలతలశాఖ కంట్రోలర్ అకున్‌సబర్వాల్ తీవ్రంగా హెచ్చరించారు. భారీ జరిమానాతోపాటు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తేల్చిచెప్పారు. విడిగా విక్రయించే తినుబండారాలు పానీయాల ధర, పరిమాణం వివరాలు స్టిక్కర్ల రూపంలో షాపు ఎదుట కచ్చితంగా నమోదు చేయాలని స్పష్టంచేశారు. నిర్ణీత ధరలకే విక్రయించాలని స్పష్టంచేస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీచేసింది. దీనిపై ఇప్పటికే ఆయాప్రాంతాల్లోని థియేటర్ యాజమాన్యాలకు అవగాహన కల్పించింది. ఆగస్టు ఒకటి నుంచి కొత్త నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని అధికారులను కూడా ఆదేశించింది. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీనగర్‌లో ఉన్న తూనికలు, కొలతల శాఖ కార్యాలయంలో అన్నిజిల్లాల అసిస్టెంట్ కంట్రోలర్, ఇన్‌స్పెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం అకున్ సబర్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. వినియోగదారుల కోసం ఉద్దేశించిన ఏ వ్యాపారం, సేవ, వినోదంగానీ న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా జరుగాలని అన్నారు. ఈ వ్యవహారాన్ని పర్యవేక్షించేందుకు ఆగస్టు 2, 3 తేదీల్లో గ్రేటర్ పరిధిలో, 4, 5 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.

మొదటిసారి కేసు నమోదైతే రూ.25 వేలు, రెండోసారి రూ.50 వేలు, మూడోసారి రూ.1 లక్ష జరిమానాతోపాటు ఆరునెలల నుంచి ఏడాది వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉం టుందని హెచ్చరించారు.

ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 180042500333, వాట్సప్ నంబర్ 7330774444 విధిగా సినిమా హాళ్లలో ప్రదర్శించాలని సూచించారు.

నిబంధనలు ఉల్లంఘించినట్టు గుర్తిస్తే వినియోగదారులు తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## ఏపీ, తెలంగాణకు సుప్రీంకోర్టు నోటీసులు



దిల్లీ : సుగాలి, లంబాడీ, బంజారాలను ఎస్టీల్లో కొనసాగించడంపై తెలంగాణ ఆదివాసీ సంఘాలు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై సమాధానం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం సహా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. 1976 వరకు ఈ కులాల వారు తెలంగాణ ప్రాంతంలో బీసీల్లో ఉండగా.. ఆంధ్ర ప్రాంతాల్లో ఎస్టీల్లో ఉన్నారు. పార్లమెంట్ లో తెచ్చిన ఏరియా రీమూవల్ చట్టం ద్వారా తెలంగాణలో సుగాలి, లంబాడీ, బంజారాలు ఎస్టీల్లోకి మారిపోయారు.

2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణలో వారిని ఎస్టీల్లో కొనసాగించడంపై ఆదివాసీల్లోని 9 కులాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. 1976లో తెచ్చిన చట్టంతో అసలైన గిరిజనులకు అన్యాయం జరుగుతోందని, తెలంగాణలో ఈ మూడు కులాలను ఎస్టీల్లో కొనసాగించొద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. కేంద్రం, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాలు నోటీసులు అందుకున్న తర్వాత ఇచ్చే సమాధానాలు కోర్టుకు అందిన తర్వాత తదుపరి విచారణ ఉండనుంది. ఈ పిటిషన్‌లో బంజార, లంబాడీలు ఇంప్లీడ్ అవ్వొచ్చని సుప్రీంకోర్టు సూచించింది.







మీరు మూలంలో
పన్ను మినహాయించారు
ఇప్పుడు
టిడిఎస్ రిటర్న్
దాఖలుచేయు సమయం వచ్చింది

30 జూన్ 2018తో అంతమైన మూడు నెలల కోసం టిడిఎస్ స్టేట్‌మెంట్ 31 జూలై, 2018 లోగా ఇ-ఫైల్ చేయండి

davp 15401/13/0029/1819

**టిడిఎస్ సర్టిఫికేట్ డౌన్‌లోడ్**

- ఫార్మ్ 16ఎ రూపంలో టిడిఎస్ సర్టిఫికేట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. 7 అక్షరాల టిడిఎస్ సర్టిఫికేట్ నెంబరును తప్పనిసరిగా వెబ్‌సైట్: http://www.tdscpc.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలి.
  (ట్రేసస్ పోర్టల్ నుండి డౌన్‌లోడ్ చేసుకున్న టిడిఎస్ సర్టిఫికేట్ మాత్రమే చెల్లుబాటయ్యే సర్టిఫికేట్ అవుతుంది.
  ప్యాన్ సరిగ్గాలేకపోయినా లేదా ఇ-ఫైల్ చేసిన టిడిఎస్ స్టేట్‌మెంట్‌లో పేర్కొనకపోయినా సందర్భంలో ట్రేసస్ పోర్టల్ నుంచి టిడిఎస్ సర్టిఫికేట్‌ను డౌన్‌లోడ్ చేసుకోలేరు)
- ఫారం 27క్యూలో పేర్కొన్న పాన్ లేని ఆ స్థానికులయినచో ట్రాన్సాక్షన్ బేస్ట్ రిపోర్టు (టిబిఆర్)ను డౌన్‌లోడ్ చేసుకోగలరు.

**టిడిఎస్ సర్టిఫికేట్ జారీ**

- టిడిఎస్ సర్టిఫికేట్ జారీ ఫారం 16ఎ రూపంలో జీతం కాకుండా ఇతర ఆదాయం ఏదైనా ఉంటే 31 డిసెంబరు, 2016 లోగా ముగిసిన త్రైమాసిక వ్యవధికి గాని 15 ఆగష్టు, 2018 లోగా చెల్లించాలి.
  *(టిడిఎస్ సర్టిఫికేట్‌ల జారీలో జాప్యాలకు రోజుకి 100/- చొప్పున ప్రతీ రోజూ విధించబడుతుంది. చెల్లించాల్సిన / సేకరించిన సొమ్ము కన్నా అపరాధ సొమ్ము అధికంగా కాకుండా చూసుకోవాలి.)*

**గమనిక**

- పన్ను తగ్గించుకొని మరియు జమచేయని మినహాయింపుదార్లు గడువు తేదీలోగా దానిని వెంటనే జమ చేయగలరు.
- మినహాయింపుదార్లు అందరూ ట్రెసెస్ పోర్టల్: http://www.tdscpc.gov.in లో తమను తాము నమోదు చేసుకోగలరు.
- డిడక్టీ యొక్క పాన్‌ను సరిగా కోట్ చేసి నా యొక్క బకాయిగల ట్యాక్స్ క్రెడిట్‌ను పొందగలరు.
- టిడిఎస్ స్టేట్‌మెంటులో పాన్ లేదా టాన్‌ను కోట్ చేయనిచో అది పెనాల్టీకు దారి తీస్తుంది.
- అప్రమేయ తక్కువ చెల్లింపులను నివారించేందుకు చలానా యొక్క సిఐఎన్‌ను సరిగా కోట్ చేయగలరు.
- డిడక్టర్లు సిపిసి (టిడిఎస్) నుంచి అందిన ఇమెయిల్ ఎస్ఎమ్ఎస్‌లకు అవి అందిన ఏడు రోజులలోగా స్పందించి ప్రాథమిక పరిక్షలోనే అప్రమేయ పాన్ మరియు చలానా తప్పులను నివారించగలరు.
- పాన్ తప్పులను నివారించేందుకు ట్రెసేస్ పోర్టల్‌లో లభించే పాన్ టాన్ మాస్టర్‌ను డౌన్‌లోడ్ చేసుకోగలరు.
- త్రైమాసికానికి టిడిఎస్/టిసిఎస్‌లు వర్తించే లావాదేవీలు జరపనిచో ఇదే విషయాన్ని ట్రెసేస్ పోర్టల్‌తో ఫైలు చేయనందుకు వివరణను ఉపయోగించి తెలియచేసి టిడిఎస్ స్టేట్‌మెంటును ఫైలు చేయనందుకు అందే నోటీసును నివారించగలరు.

టిడిఎస్ స్టేట్‌మెంట్ ఫైలింగ్ జాప్యమైతే ప్రతిరోజుకు రూ. 200/- ఆలస్య రుసుము విధించబడును. రూ. 1,00,000/- వరకు పెనాల్టీ కూడా విధించబడును.

@IncomeTaxindia

దర్శించండి:
www.incometaxindia.gov.in
www.cleanmoney.gov.in

డౌన్‌లోడ్ చేసుకోండి "ఆయకర్ సేతు" ట్యాక్స్ పేయర్స్ సర్వీసెస్ మాడ్యూల్ మరియు మొబైల్ అప్లికేషన్

आयकर विभाग

ఆదాయ పన్ను శాఖ
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# ఘనంగా మలసాల జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా గంటా శ్రీనివాస రావు



అనకాపల్లి ... కశింకోట ఆర్ఈసిఎస్ ఛైర్మన్ మలసాల రమణారావు ,జెడ్పీటిసి మలసాల ధనమ్మ దంపతుల కుమారుడు విశాఖజిల్లా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత కార్యదర్శి మలసాల కుమర్‌రాజా జన్మదిన వేడుకలను ఆయన స్వగ్రామమైన కశింకోట మండలం ఏ.ఎస్.పేట గ్రామంలో సోమవారంఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనువాసరావు ,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనువాసరావు హాజరై కుమార్‌రాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి గంటా శ్రీనివాసరావు, మలసాల రమణారావు, మలసాల ధనమ్మ, సమక్షంలో కుమార్ రాజా కేక్ కట్ చేసారు.అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ మంత్రి గంటా చేతుల మీదుగా చేసారు.అనంతరంఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి గంటా సందర్శించి రక్తదానం చేసిన యువకులను అభినందించారు. అనంతరం విశాఖ రూరల్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీష్, మళ్ల సురేంద్ర , డాక్టర్ విష్ణుమూర్తి సత్యవతి ,ముత్తం శెట్టి మహేష్, కాయల మురళీ , సిదిరెడ్డి శ్రీనువాసరావు ,వేగి వెంకట్రావు ,తాకాశి బాబు ,కర్రి దుర్గునాయుడు ,కొణతాల నూకునాయుడు ,పంచదార్ల లక్ష్మి ,బుదిరెడ్డి చిన్నా ,తదితరులు జన్మదిన శుభాకాంక్షలు కుమార్ రాజాకు తెలియజేసారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలపై మండల కమిటీలు బాధ్యత వహించాలి

### రాష్ట్ర కార్యదర్శి పాకాల త్రినాధ్

అనకాపల్లి ... ధర్మ ప్రచారంలో భాగంగా మండలంలో అన్ని గ్రామాల్లోను ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగే విధంగా మండల సలహా కమిటీలు బాధ్యత వహించాలని సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాధ్ అన్నారు. సోమవారం అనకాపల్లి పట్టణంలో దుర్గమ్మ కొండపై నిర్వహించిన విశాఖజిల్లా సలహసమితుల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పాకాల త్రినాధ్ మాట్లాడుతూ ఇంత వరకు ఈ సంస్థ ఆధ్వర్యంలో ఎస్సి, ఎస్టి ,మత్స్యకార కాలనీల్లో 68 దేవాలయాలు నిర్మాణం చేసి అదే కులస్తులకు టిటిడి ద్వారా అర్చక శిక్షణ ఇచామన్నారు. రెండేన్నర సంవత్సరాల్లో ప్రతి మండలంలో అన్ని గ్రామాల్లో దేవాలయాల్లో సామూహిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో భక్తి భావం పెంచటం జరుగుతుంది. ఈ జిల్లాలు మంచిఫలితాలు వస్తున్నాయి. కమిటీలు దీన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. మహిళా సమితులు కూడా గ్రామ స్థాయిలో మంచికార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శరగడం సత్యనారాయణ, కో కన్వీనర్ పోతురంగా రావు ,గంగుపాము నాగేశ్వరరావు ,మహిళా విభాగం ఇందిరం ఆర్ నర్సింహాచార్యులు , ఎల్ ఎస్ఎన్ మూర్తి ,ఎ గంగాధర్ ఇరవైఐదు మండలాల కన్వీనర్లు ,కోకన్వీనర్లు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వేజోన్ ఇవ్వలేమని అపిడవిట్ దాఖలు చేసినందుకు నిరసన

నర్సీపట్నం : విశాఖ రైల్వేజోన్ ఇవ్వలేమని అపిడవిట్ దాఖలు చేయడాన్ని నిరశిస్తూ సోమవారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు రైల్వేజోన్, గిరిజన యూనివర్సిటీ, ప్రత్యేక హోదా, కడప స్టీల్‌ప్లాంట్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇవ్వలేమని చెప్పడం దారుణమన్నారు.

రైల్వేజోన్‌కు టెక్నికల్ అబ్జక్షన్ ఉన్నాయని లింక్ పెట్టి తప్పించుకునే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇప్పటి వరకు బిజెపికి కొమ్ముకాసిన టీడీపీ ప్రభుత్వం ఎన్నికల దృష్టిలో ఉంచుకొని పోరుబాట అంటూ నాటకం చేస్తుందని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రామునాయుడు, జి.గురుబాబు, నర్సీపట్నం సిపిఐ రూరల్ కార్యదర్శి ఎన్.శ్రీరామ్మూర్తి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.సత్తిబాబు, డివిజన్ కమిటీ సభ్యులు ఎ.రాజు, సిపిఎం మహిళా నాయకులు కెవి.సూర్యప్రభ, ఎల్.గౌరి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణీంద్ర, జిల్లా సెక్రటరీ అమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 1న కళ్యాణపులోవ నీరు విడుదల

రావికమతం : జిల్లాలోని కళ్యాణపులోవ(వరహా) జలాశయం పరిధిలోని ఆయకట్టులో వరి నాట్లు వేసేందుకు ఆగస్టు 1 నుండి సాగు నీటిని విడుదల చేయనున్నారు. ఆ రోజున ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు చేతుల మీదుగా నీరు విడుదల చేయాలని నిర్ణయించాలని నీటి సంఘం, జలవనరుల అధికారులు నిర్ణయించారు. ఈ జలాశయం ప్రస్తుతం నీటి నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి. జలాశయం పూర్తి నీటిమట్టం 460 అడుగులు కాగా శుక్రవారం నాటికి 456 అడుగుల నీరు నిల్వ ఉంది. ఆయకట్టు 4,484 ఎకరాలు. ఏటా 3,654 ఎకరాల్ల వరి సాగవుతుంది. చీమలపాడు, గంపవానిపాలెం, జెడ్.బెన్నవరం, జెడ్.కొత్తపట్నం, కిత్తంపేట, దొండపూడి, మత్సవానిపాలెం, కొత్తకోట, మర్రివలస, కన్నంపేట తదితర 10 ఆయకట్టు గ్రామాల పరిధిలోని ఖరీఫ్ వరి పంట సాగునకు ఏటా ఆగస్టు రెండో వారంలో జలాశయం నుంచి సాగునీటిని విడుదల చేసేవారు. అయితే రెండేళ్లగా ముందుగానే నీటిని వదులుతున్నారు. గతేడాది ఆగస్టు 2న నీరుని వదిలారు. ఈ ఏడాది కూడా ఆగస్టు 1న విడుదల చేయాలని నిర్ణయించారు. జలాశయంలో నీరుపుష్కలంగా ఉండటంతో ఇప్పట్లో వర్షాలు పెద్దగా కురవకున్నా, ఇప్పుడున్న నీటితో వరి సాగుకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని అధికారులు తెలుపుతున్నారు. దమ్ములు పట్టి, వరి నాట్లు వేసుకోవడానికి రోజుకు 30 క్యూసెక్కులు చొప్పున నీటిని వదిలినా 60 రోజులు వరకు సరిపోతుందని అంటున్నారు.

## లింగంపేట నేలకొరిగిన విద్యుత్ స్తంభం

### మండలంలో పలు గ్రామాల్లో ఇదే సమస్య

గొలుగొండ : లింగంపేటలో ఆదివారం తెల్లవారుజామున విద్యుత్ స్తంభం నేలకొరిగింది. దీంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. అయితే ఈ సమస్యలపై గత మూడు రోజుల క్రితం విద్యుత్ అధికార్లకు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే వచ్చి ప్రమాదాన్ని గుర్తించి ఆ స్తంభానికి ఉన్న వినియోగదార్లు మీటర్లు సర్వీసులు తొలగించారు. ఆ స్తంభానికి విద్యుత్ సరఫరా నిలుపుదల చేశారు. అయితే మూడు రోజులుగా ఒరిగిన స్తంభాన్ని పట్టించుకోక పోవడంతో తెల్లవారుజామున ఒక ఇంటి సమీపంలో కుప్పకూలింది. ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో విషయం తెలుసుకున్న విద్యుత్‌శాఖాధికార్లు సంఘటనా స్థలానికి చేరుకొని కూలిన స్తంభం స్థానంలో కొత్త స్తంభం వేయడానికి రెండు నెలలు కాలం పడుతుందని చెప్పి చేతులు దులుపుకొని వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా మండలంలోని సాలికమల్లవరం, జోగుంపేట, పప్పుశెట్టిపాలెం, విద్యుత్ లైన్లు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. అయితే ఎలక్ట్రికల్ ఎఇ స్పందించలేదని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సుర్ల సీతారామ్మూర్తి ఆరోపించారు.

### గంగవరం రోడ్డు విస్తరణకు

# అధికారులు చొరవ చూపాలి



గాజువాక: పెదగంట్యాడ మండలం పరిధి గాంధీ విగ్రహం జం.నుంచి గంగవరం రోడ్డు గాంధీ జంక్షన్ వరకు అత్యంత రద్దీగా ఉన్న గంగవరం రోడ్డు విస్తరణకు అధికారులు చొరవ చూపాలని గాజువాక జోనల్ కార్యాలయంలో జోన్-5 జెడ్సీ ఛక్రదరరావును సోమవారం స్థానికులు కలిసి సమస్యలను వివరించి వినతి పత్రాన్నిఅందజేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్లాన్ ప్రకారం 100అడుగులు విస్తరణ చేయవలసి ఉందని అయితే విస్తరణ చేయడానికి సంబందించిన అధికారులు పటించుకోకపోవడం దారుణమని ఆందోళన వ్యక్తం చేసారు. అత్యంత రద్దీగ ఉన్న రహదారితో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు చేయడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎప్పుడు ఏప్రమాదం పొంచివుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారని ఆవేవ్యక్తం చేసారు. అంతే ముఖ్యంగా పాఠశాల పిల్లలు స్కూల్‌కి వెళ్ళి తిరిగి వచ్చేవరకు చాలా భయంగా ఉందని, అందువలన సంబందిత అధికారులు చొరవచూపి రోడ్డు విస్తరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దొడ్డిరమణ, గంగవరం స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ, ఇంటర్, పాలిటెక్నిక్ ఐటి విద్యార్థులకు టెక్స్, నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

## తహశీల్దార్, హౌసింగ్ కార్యాలయాలలో అవినీతి మయం

భీమునిపట్నం : భీమిలి తహశీల్దార్, హౌసింగ్ కార్యాలయాల లో అవినీతికి మారుపేరుగా నిలుస్తోందని ప్రజాప్రతినిధులు ఆరోపించారు.

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యరబాల కృష్ణవేణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు సరగడ అప్పారావు మాట్లాడుతూ చిప్పాడ గ్రామంలో సర్వే నెం 57/2 సుమారు 2.83 సెంట్లు ప్రైవేట్ వ్యక్తులకు చెందిన రూ.5కోట్ల విలువ చేసే భూమిని, భూమి లేని వ్యక్తి వేరే వారికి అమ్మడం లో రెవెన్యూ సహకారం ఉందని అన్నారు. దానికి ఆర్ ఐ రామకృష్ణ మాట్లాడుతూ ఈవిషయంపై పొరపాటు జరిగినట్లు ఒప్పుకున్నారు. తప్పు జరగడం కాదని తప్పు చేసిన వారిని కటినంగా శిక్షించాలని జడ్పీటీసీ అన్నారు. అంతే కాకుండా ఇ -పాస్ పుస్తకాలుకు రైతులనుంచి లంచాలు అడుగుతున్నారని సర్పంచ్ లు ఆరోపించారు .ఆరోగ్య అదికారి అప్పలకొండ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పరిక్షలు కేజిహెచ్ లో మాత్రమే వున్నాదని ఎవరికైన లక్షణాలు కనిపిస్తే కేజీహెచ్ కి పంపిస్తున్నామని,ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి లక్షల రూపాయులు దోపిడీకి గుర్వవుతున్నారని చెప్పారు.

ఇంకా ఈ సమావేశంలో ఎమ్పీడీవో కె.హరిప్రసాదరావు, విస్తరణాదికారి ఆర్.వి.ఎల్.ఎన్.కుమార్, వైస్. ఎంపిపి గరికిన నాగమణి, మజ్జి.వెంకటరావు, ఎమ్పీటీసీలు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

### మూలకుద్దు పంచాయతీ లో

# గ్యాస్ స్టవ్ లు పంపిణీ

భీమునిపట్నం : గ్రామాల్లో కట్టిల పొయ్య వాడటం ద్వారా వచ్చే పొగ పీల్చడం వల్ల అనేక మంది మహిళలు అనారోగ్యానికి గురి అవుతున్నట్లు శాస్త్రీయ పరిశోదనలు తెలుపుతున్నాయని,ఈ పరిస్థితిని నివారించడానికి ప్రతీ మహిళా ఎల్పీజీ గ్యాస్ ను వాడాలని భీమిలి మండలాధ్యక్షురాలు యరబాల క్రిష్ణవేణి అన్నారు.దీవిస్ లేబరేటరీస్ వారి సహకారం తో గ్యాస్ స్టవ్ పంపిణి కార్యక్రమానికి సోమవారం మూలకుద్దు పంచాయితీ ఆమె ముఖ్య అతిదిగా విచ్చేసి గ్యాస్ స్టవ్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎం.పి.పి మాట్లాడుతూ గ్రామప్రజలకు కననీసవసరాలను ప్రాదాన్యత క్రమంలోపరిశీలించి వాటికీ సహాయం అందిస్తున్న దీవిస్ సేవల్ని ఆమె అభినదించారు.దీవీస్ కోర్పరేట్ సామజిక బాద్యత అదికారి ఇ.ఎస్ నాగరాజు మాట్లాడుతూ కర్మాగారం సమీపంలోనీ ఏడు పంచాయితీలలోని ప్రజల అవసరాలైన త్రాగునీరు ,మరుగుదొడ్లు, విద్యుత్,పారిశుధ్యం,మరియు వివిద రకాలైన కార్యక్రమాల ద్వారా సహాయాన్ని అందించామని పంచాయతీ లలోని మహిళల ఆరోగ్యం కోసం పొగ లేని పంచాయతీలు గా మార్చేందుకు ప్రదానమంత్రి ఉజ్వల యోజన లబ్ది దారులకు గ్యాస్ స్టవ్ లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.మూలకుద్దు పంచాయతీలోనీ తొలి విడతగా 86 మంది లబ్ధిదారులకు 1,12,000 వేలు విలువచేసే గ్యాస్ స్టవ్ లు పంపిణి చేసామని ఆయన అన్నారు. ఇందులో పంచాయతీ విస్తరణాదికారి ఆర్.వి.ఎల్.ఎన్.కుమార్,సర్పంచ్ కొయ్యు బంగారు తల్లి,గ్రామ కార్యదర్శి నూర్జహాన్,దీవిస్ సిఎస్.ఆర్ విభాగం అదికారులు డి.సురేష్ కుమార్, శేఖర్ బాబు,మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకన్య సినీ కాంప్లెక్స్‌లో పరిశుభ్రత లేదని ఫిర్యాదు

నర్సీపట్నంః నర్సీపట్నంలో గల శ్రీకన్య సినీ కాంప్లెక్స్‌లో పరిశుభ్రత లేదని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ అన్నారు. కొత్త సినిమా విడుదలకు ప్రజల నుండి రూ.150 వసూలు చేస్తునప్పటికీ థియేటర్‌లో మౌళిక వసతులు అయిన మరుగుదొడ్లు కనీస శుభ్రత పాటించడం లేదన్నారు. నీటి సదుపాయం లేక దుర్వాసతో ఉన్నాయన్నారు. అలాగే ఆహార పదార్థాలలో నాణ్యత పాటించడం లేదని, ఏసి మెంటినెస్ చేయడం లేదన్నారు. నామమాత్రంగా ఏసిలు వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఫలితంగా దోమల బారిన వినోదానికి లోనవుతున్నారన్నారు. అలాగే పార్కింగ్ ఫీజు వసూలు చేస్తునప్పటికీ వాహనదారుల పెట్రోల్ కు రక్షణ లేదన్నారు. ఈ విషయమై అధికారులు స్పందించాలని ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి అమర్, ఏఐఎస్ఫ్ జిల్లా కార్యదర్శి ఫణీంద్ర, ఏఐఎస్ఎఫ్ నాయకులు అప్పన్నదొర, గణేష్ పాల్గొన్నారు.

## అనకాపల్లి బంద్ జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

అనకాపల్లి : తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జరిగే అనకాపల్లి పట్టణ బంద్‌ను జయప్రదం చేయాలంటూ జిల్లా రైతు సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో బైక్ ర్యాలి జరిగింది. ఈ ర్యాలీని సమాఖ్య అధ్యక్షులు దాడి రత్నాకర్ సిపిఎం నాయకులు ఎ. బాలకృష్ణ తదితరులు ప్రారంభించారు. నెహ్రుచౌక్ నుండి సత్యనారాయణ థియేటర్ అలాగే పూడమడక జంక్షన్ శారదానగర్, గుండాల జంక్షన్ తదితర ప్రాంతాల వరకు ర్యాలీ జరిగింది. వాణిజ్య సముదాయాలను, వ్యాపారస్తులను కలిసి బంద్‌కు సహకరించాలని ఈ సందర్బంగా కోరారు.

పెద్ద ఎత్తున యువకులు పాల్గొని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ప్రతినిధులు, సిపిఐ, ఆమ్‌ఆద్మీపార్టీ, తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు కొణతాల సీతారాంకు జననీరాజనం




అనకాపల్లిః జనసేన పార్టీ నాయకులు కొణతాల సీతారాం ప్రారంభించిన పాదయాత్రకు జనం నిరాజనం పలుకుతున్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రచారానికి గాను, గత మూడు రోజులు క్రితం ప్రారంభించిన పాదయాత్ర సోమవారం నాటికి అనకాపల్లి మండలం, మెట్టపాలెం జగన్నాధపురం, తగరంపూడి, సీతానగరం, వెంకుపాలెం, దిబ్బపాలెం, ఊడేరు, దర్జినగర్ కోలనీ, చేరింది. ఈసందర్బంగా ఇంటింటికి పర్యటించిన సీతారాం పార్టీ సిద్ధాంతాలను కర పత్రాలను ప్రజలకు పంపిణీ చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేకే, ప్రభుత్వానికి ఎదురుదాడి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోరాడుతున్నారని ప్రజా సమస్యలపై తన గళం వినిపిస్తున్నారని తెలిపారు. ఆయనకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బర్నికాన రాము, మళ్ల శ్రీను, దూలంగోపి, అప్పికొండ గణేష్, వాకాడ మోహన్, కాంద్రేగుల సునీల్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

### వుయ్ కేర్ యు

# ఇన్‌ఛార్జ్‌కి అవార్డు

భీమునిపట్నం : తన సేవలకు ఇలాంటి అవార్డు వస్తుందని కలలోనైనా ఊహించలేదనీ వుయ్ కేర్ యు ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ తనకు బొబ్బిలి లో అవార్డు వచ్చినందుకు చాలా చాలా ఆనందంగా ఉందని చెప్పారు. అనాధలకు,పేదలకు, అనాధాశ్రమాలకు, పేదవిద్యార్థులకు,పాఠశాలలకు తను చేసిన సేవలు శ్లాఘనీయమని బొబ్బిలి సంస్థానాదీశులు, యువరాజాబేబీనాయన, బొబ్బిలి మున్సిపల్ ఛైర్ పర్సన్ అచ్యుత వల్లి,అభిమాని పౌండేషన్ వ్యవస్థాపకులు రెడ్డి గోపాలనాయుడు సన్మాన కార్యక్రమం లో తన గురించి ఆవిధంగా చెపుతుంటే ఆనందానికి అవధులు దాటాయని వుయ్ కేర్ యు ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తను చేసిన సేవలు ఈవిధంగా నన్ను పెద్ద ల సమక్షంలో అవార్డు రావడానికి కారణం అవుతుందని అసలు ఊహించనేలేదని ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి అవార్డు ఇచ్చినందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## కొరియన్ షాటో కాన్ కరాటే అసోసియన్ ఆద్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలు

భీమునిపట్నం : స్థానిక సెంటాన్స్ హై స్కూల్ మైదానం లో భీమిలి కి చెందిన కొరియన్ షాటో కాన్ కరాటే అసోసియన్ సంస్థ డైరెక్టర్ ఎం.వెంకటరమణ యాదవ్ ఆద్వర్యం లో బాలబాలికలకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలు నిర్వహించారు.ఇందులో సుమారు 200 మంది పాల్గొన్నారు. మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ గాడు చిన్నకుమారి లక్ష్మి జ్యోతి ని ప్రజ్వల చేసి ప్రారంభించారు.కరాటె మాస్టర్స్ నల్లా.శ్రీను,వి.నరసింగరావు, సాయి నరేష్ ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించారు. ఈ సందర్భంగా భీమిలి ఎస్,ఐ వాసునాయుడు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు నేర్చు కోవాలని , ఆడపిల్లల కు ఎంతో ఉపయోగ కరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంకు జిల్లా పి.ఇ టి ల సంగం కార్యదర్శి ఎన్,.లలిత్ కుమార్, కొరియన్ షాటో కాన్ కరాటే అసోసియన్ సంస్థ డైరెక్టర్ ఎం.లక్ష్మి,న్యాయవాది రామదాసు, సెంటాన్స్ హై స్కూల్కో ఆర్డినేటర్ సిస్టర్ దీప,విశ్రాంతి పి.ఇ.టి పి.సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## 6న ఛలో విజయవాడ

రోలుగుంట : మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, క్లస్టర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని కోరుతూ వచ్చే నెల 6వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సిఐటియు మండల నాయకులు ఈరెల్లి చిరంజీవి తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. భోజన పథకం వర్కర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.5వేలు ఇవ్వాలని, బిల్లులు, వేతనాలు, మెనూ చార్జీలు రూ.10వేలకు పెంచాలని కోరారు.

అలాగే ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న వారికి కనీస వేతనం నిర్ణయించి, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఛలో విజయవాడ కార్యక్రమాన్ని పిలుపునిచ్చినట్లు ఆయన చెప్పారు.